## నేడు ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క పర్యటన



**ప్రజాపక్షం/ఖమ్మం :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క ఈనెల 27, 28 తేదీల్లో ఖమ్మంలో పర్యటించ నున్నారు. 27వ తేదీ సాయంత్రం హైదరాబాద్‌లో బయలుదేరి ఖమ్మం చేరు కుంటారు. 28న ఉదయం ముదిగొండ మండలం యడవల్లిలో పలు అభి వృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారు. అక్కడి నుంచి 10.30 గంట లకు చింతకాని మండల కేంద్రంలో డబుల్‌రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తారు. అధికారులతో ఎంపిడివో కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వ హిస్తారు. మధ్యాహ్నం రెండు గంటలకు బోనకల్ చేరుకుని ఇందిరమ్మ డెయి రీకి, రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. మూడు గంటలకు గార్లపాడు గ్రామంలో బిటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. నారాయణపురం చేరుకుని నారాయణపురం, చిన్నబీరవల్లి గ్రామాల మధ్య రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు.


www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

స్తంభాద్రి భద్రాద్రి

మంగళవారం | 27 | మే | 2025

పేజీలు 8


# అబాసుపాలవుతున్న కార్పోరేషన్ పాలన..!




-ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల మాటలు భేఖాతర్

-కార్పోరేషన్‌లో కొందరి ఇష్టారాజ్యం

**ప్రజాపక్షం/ఖమ్మం :** ఖమ్మం కార్పోరేషన్‌లో కొందరి సిబ్బంది తీరు మొత్తం పాలనను అబాసుపాలు చేస్తుంది. గతంలో ఎన్నడులేని రీతిలో పాలనపై విమర్శలు వినవస్తున్నాయి. అధికారులు కొటరీగా ఏర్పడి మేయర్, కమిషనర్ ఆదేశాలను పట్టించుకోకుండా కార్యాలయాన్ని వివాదాల నిలయంగా మార్చారని ఎవరు ఏ నిర్ణయం చేసినా దాని గురించి వీరికి అక్కరలేదని వీరు చెప్పిందే అమలవుతుందన్న ఆరోప ణలు వినవస్తున్నాయి. కార్పోరేషన్ సిబ్బంది మొత్తం పాలన వ్యవహారాలను లీక్ చేస్తూ

మిగతా 2లో..

# ఆన్‌లైన్ నేరస్తుల అరెస్ట్

- ట్రేడింగ్ పేరుతో కోటి రూపాయలు స్వాహా
- నిందితులను పట్టుకున్న సైబర్ పోలీసులు



**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** అన్‌లైన్‌లో ట్రేడింగ్‌లో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తాయని ఆశచూపి ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని బురిడికోట్టించి కోటి రూపాయల పైచిలుకు నగదు స్వాహచేసిన సైబర్ నేరస్తులను ఖమ్మం సైబర్ క్రైం పోలీసులు ఆరెస్ట్ చేశారు. ఇందుకు సంబంధించి సైబర్ క్రైం డిఎస్‌పి సిహెచ్ ఆర్ వి ఫణిందర్ సోమవారం విలేకరు లకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బోనకల్లు మండలం రాయన్నపేటకు చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగికి విజయవాడకు చెందిన షేక్ సుభాని అనే వ్యక్తి ఫోన్ చేసి ఆన్‌లైన్ ట్రేడిం గ్‌లో పెట్టుబడులు పెడితే తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు పొందవచ్చని తమ వలన కొందరు లాభపడ్డారని నమ్మబలికాడు.

మిగతా 2లో..

# ఎసిబికి చిక్కిన ఖమ్మం రూరల్ సబ్‌రిజిస్ట్రార్



- ఓ వ్యక్తి వద్ద రూ.30వేలు తీసుకుటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టివేత
- అధికారులు లంచం అడిగితే ఏసీబీ టోల్‌ఫ్రీ నెంబర్ 1064కు సమాచారం ఇవ్వండి : డీఎస్‌పీ వై. రమేష్

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఓ రైతు వద్ద నుంచి రూ.30వేలు లంచం తీసుకుంటుండగా..ఖమ్మం రూరల్ సబ్‌రిజిస్ట్రార్ అరుణను ఏసీబీ అధికారులు దాడులు చేసి కార్యాలయంలో పట్టుకున్న సంఘటన సోమవారం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం ఖమ్మం నగరానికి చెందిన ఓ వ్యక్తికి ఖమ్మం రూరల్ మండ లంలోని తల్లంపాడులో రెండువేల

మిగతా 2లో..

# ఐకెపిలో అక్రమాలు..!




-డ్వాక్రా మహిళలకు .50లక్షలకు పైగా టోకరా

-ఏడాది క్రితం గుర్తించినా పట్టించుకోని ఉన్నతాధికారులు



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** బూర్గంపాడు ఐకేపీలో అక్ర మాలు వెలుగులోకి వస్తున్నాయి. గత ఏడాది క్రితం ఈ అక్రమాలను గుర్తించినా సంబంధిత అధికారులు మాత్రం సదరు సీసీపై చర్యలు తీసుకోకపోవడంలో అంతర్య ఏమిటో అంతుచిక్కని ప్రశ్నగా మారింది. మండలంలోని ఇందిరా క్రాంతి పథకం(ఐకేపీ)లో జరిగిన భారీ అవినీతి అవకతవకలపై మండల ప్రజలు విస్మయానికి గురి అవు తున్నారు. మండలంలోని 8 గ్రామ సమాఖ్యల్లో రూ 50క్షల వరకు ఓ సీసీ పక్కదాని పట్టింనట్లుగా తెలు స్తోంది. గత ఏడాది నుండి ఆ సీసీ చేసిన అక్రమాల గురించి తెలుకున్న ఉన్నతాధికారులు కూడా మౌనంగా ఉండటం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఆ సీసీ పరిధిలోని 8 గ్రామ సమాఖ్యల్లో శ్రీ నిధి రుణాలను రికవరీ చేసే క్రమంలో సీసీ ఆ నిధులను పక్కదారి పట్టించి సొంత జేబులో వేసుకున్నట్లు సమా చారం. కాకపోతే ఈ అక్రమాల్లో

మిగతా 2లో..

# అబాసుపాలవుతున్న కార్పోరేషన్ పాలన..!

(మొదటిపేజీ తరువాయి)
గందరగోళం సృష్టిస్తున్నారని సహచర ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. కార్పోరేషన్ ఉద్యోగులు కుల, మత ప్రాంతీయ వాదాలతో విడిపోయి కార్యాలయ పనుల గురించి పట్టించుకోవడం లేదన్న వాదన వినపడుతుంది. అవినీతి తారాస్థాయికి చేరిందని అనుమతులు కొందరిని సంతృప్తి పరిస్తేనే వస్తున్నాయని, నిర్మాణ పనుల్లో నాణ్యతకు తిలోదకాలు ఇచ్చారని పలువురు ఆరోపిస్తున్నారు. మేయర్, కమిషనర్ సిబ్బందిపై పట్టు కోల్పోయారా ఎందుకీ ఈ పరిస్థితి అన్న ప్రశ్నకు సమాధానం దొరకడం లేదు. విజిలెన్స్ విచారణలు, సిబ్బంది మధ్య ఆరోపణలు, అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు అపరిమిత అధికారాలు వీటన్నింటిపై కమిషనర్ మేయర్ స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. కార్పోరేషన్ సిబ్బంది కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఇటీవల జరిగిన కార్పోరేషన్ సాధారణ సమావేశంలో ఒక కార్పోరేటర్ మాట్లాడుతూ అంతా అధికారుల ఇష్టారాజ్యంగా మారింది. డివిజన్‌లో ప్రజలకు సమాధానం చెప్పుకోలేని స్థితి ఏర్పడింది. ఖమ్మం మున్సిపాలిటీగా ఉన్నప్పుడు కానీ, గత పాలక వర్గ హయాంలో కానీ ఈ పరిస్థితి లేదు. దీనిపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కార్పోరేషన్‌కు సంబంధించి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించి పనులను పర్యవేక్షిస్తున్నారు. మౌలిక వసతుల కల్పనలో జాప్యానికి తావివ్వడం లేదు. మేయర్, కమిషనర్ పనితీరుపైన వ్యక్తిగత ఆరోపణలు లేవు. తలను తోక ఆడించినట్లు ఒకరిద్దరు అధికారులు వారికి అనుకూలమైన సిబ్బంది మొత్తం పాలనను అబాసుపాలు చేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుంటే ఎందుకు మౌనం వహిస్తున్నారు అన్నది అర్థం కావడం లేదని ఓ కార్పోరేషన్ ఉద్యోగి ఆవేదన వ్యక్తం చేశారంటే పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. నిజాయితీగా తమ పని తాము చేసుకుని పోయే అధికారులు, ఉద్యోగులు సైతం భయపడుతున్నారు. కార్పోరేషన్‌లో ఎప్పుడు ఏమి జరుగుతుందోనన్న ఆందోళన ఉద్యోగుల్లో నెలకొంది. కాసులు లేనిదే ఏ పని కావడం లేదన్న భావన ప్రజల్లో బలపడుతుంది. కార్పోరేషన్ పాలన గాడి తప్పడానికి కారణమైన వారిపై తగు చర్యలు తీసుకుంటే తప్ప పాలన గాడిన పడదు. ఆ చర్యలు ఎప్పుడు తీసుకుంటారో మరి.

# ఎసిబికి చిక్కిన ఖమ్మం రూరల్ సబ్‌రిజిస్ట్రార్




(మొదటిపేజీ తరువాయి)
గజాల స్థలం ఉంది. దీనిని తన కుమారుడి పేరుపై గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేసేందుకు సబ్‌రిజిస్ట్రార్ అరుణను అడగగా రూ.లక్ష వరకు డిమాండ్ చేసింది. ఆ డబ్బులను ఇచ్చేందుకు నిరాకరించిన సదరు వ్యక్తి ఏసీబీకి ఫిర్యాదు చేశాడు. ఈ నేపథ్యంలో ఏసీబీ అధికారుల ట్రాప్ చేసి సబ్‌రిజిస్టార్‌కు సంబంధించిన డాక్యూమెంట్ రైటర్ పుచ్చకాయల వెంకటేశ్వరరావుకు ముందుగా రూ.30వేలు ఇస్తుండగా దాడి చేసి పట్టుకున్నారు. అనంతరం తీసుకున్న డబ్బులను సబ్‌రిజిస్టార్ అరుణకు కార్యాలయంలో అందిస్తుండగా...డాక్యూమెంట్ రైటర్‌తో సహా సబ్‌రిజిస్టార్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు.

### రెండు రోజులుగా ఏసీబీ అధికారుల రెక్కీ...

సబ్‌రిజిస్ట్రార్ లంచం అడిగిన విషయాన్ని గత రెండు రోజుల క్రితమే ఏసీబీ అధికారులు సదరు వ్యక్తి ఫిర్యాదు ద్వారా తెలుసుకున్నారు. రెండు రోజులుగా కార్యాలయంలో సాగుతున్న వ్యవహారాలను అక్కడే ఉండి పరిశీలించారు. అలాగే సదరు వ్యకి ద్వారా సిక్రెట్‌గా మైక్‌తో సబ్ రిజిస్ట్రార్ డబ్బులు అడుగుతుండగా రికార్డ్ సైతం చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ మాట్లాడారు...తన కుమారుడికి ఓ తండ్రి గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేసుకుంటుండగా..సబ్‌రిజిస్ట్రార్ డబ్బులు డిమాండ్ చేయడం దారుణం అన్నారు. అధికారులు లంచం అడిగితే ఏసీబీ నెంబర్ 1064కు బాదితులు ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.ఇదిలా ఉండగా సబ్‌రిజిస్ట్రార్ ఏసీబీ దాడులలో చిక్కడంతో డాక్యూమెంట్ రైటర్లు అప్రమత్తమయ్యారు. తమ షాపుల్లో ఎక్కడ ఏసీబీ దాడులు జరుగుతాయోనని ముందుగానే షటర్లను బంద్ చేయడం విశేషం.

### అధికారుల తీరు సరికాదు : బీజేపీ నేత మధు

కార్యాలయల వద్దకు పనుల కోసం వచ్చిన బాధితుల నుంచి అధికారులు లంచం డిమాండ్ చేయడం సరికాదని బీజేపీ మండల అధ్యక్షుడు జాటోత్ మధునాయక్ అన్నారు. ఇటువంటి లంచవతరులు ఇతర శాఖలలోను ఉన్నట్లు ఆరోపించాడు. ప్రభుత్వం తగు విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేశాడు. ఈ వ్యవహారాన్ని బీజేపీ పార్టీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపాడు.

# ప్రజావాణికి అధికారుల డుమ్మా






**సమస్యల పరిష్కారం కోసం**
**కార్యాలయాల చుట్టూ ప్రదర్శన**
**పైరవీకారులను ఆశ్రయిస్తున్న ప్రజలు**

**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** మండలంలోని సుదీర్ఘ ప్రాంతాల ప్రజలు ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో జరిగే ప్రజావాణికి వెళ్లాల్సిన అవసరం లేకుండా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశాల మేరకు మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతి సోమవారం తిరుమలాయపాలెం ఎండిపిఓ కార్యాలయంలో నిర్వహిస్తున్నారు. ప్రజావాణి కార్యక్రమానికి మండల స్థాయి పలు శాఖల అధికారులు హాజరు కాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తమ సమస్యలను ప్రజావాణిలో చెప్పుకుంటే అక్కడే సంబంధిత అధికారులు ఉండి పరిష్కరిస్తారని ప్రజలు ప్రజావాణికి రావటంతో అక్కడ అధికారులు లేక ఖాళీ కుర్చీలు దర్శనం ఇవ్వటంతో ప్రజావాణిలో ప్రజలు ఫిర్యాదులు చేసేందుకు సుముఖంగా లేరు. ఇప్పటి వరకు ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు శాఖల వారీగా ఎన్ని పరిష్కరించారో కూడా అధికారులు తెలియ చేయటం లేదు. తిరుమలాయపాలెం మండలంలో 40 గ్రామపంచాయతీల ప్రజలు సుదీర్ఘ ప్రాంతాల నుంచి తమ సమస్యల కోసం ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరుగుతూ పైరవీకారులను ఆశ్రయించి వారికి థాయిలాలు ముట్టజెప్పి పనులు చేయించుకుంటున్నారు. సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు జరిగిన ప్రజావాణిలో వివిధ గ్రామాల నుంచి ఐదు ఫిర్యాదులు అందాయి. దానిలో రెవెన్యూ 4 విద్యుత్‌శాఖకు 1 చొప్పున ఫిర్యాదులు అందాయి. ప్రజావాణిలో అందిన ఫిర్యాదులు పరిష్కారం అయితే ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ఎందుకు ప్రజలు తిరుగుతున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. . ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ప్రారంభించిన ప్రజావాణి కార్యక్రమం నీరుగారుతుంది. పలు శాఖల మండల స్థాయి అధికారులు హాజరు కాకపోవడంతో వారిపై కనీస చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. ఇప్పటికైనా తహశీల్దార్ లూథ్ విల్సన్, ఎంపిడిఓ సిలార్‌సాహెబ్ ప్రజావాణిలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం మండలస్థాయి అధికారులంతా హాజరయ్యే విధంగా చూడాలని, ప్రజావాణిని కొనసాగించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# అన్‌లైన్ నేరస్తుల అరెస్ట్

(మొదటిపేజీ తరువాయి)
వాట్సప్, ట్రేడింగ్‌కు సంబంధించిన లింకులు పంపుతామని వాటిలో పెట్టుబడులు పెట్టి లబ్ధిపొందవచ్చని చెప్పడంతో వారిమాటలు నమ్మిన బాధితుడు వారు పంపిన లింక్‌లను ఓపెన్‌చేసి తొలుత తక్కువ మొత్తంలో పెట్టుబడులు పెట్టి లాభాం పొందాడు. దీంతో ఎక్కువ మొత్తంలో ట్రేడింగ్ చేయటం మొదలు పెట్టాడు. అలా దశల వారిగా రూ.1.62 కోట్ల రూపాయలు పెట్టుబడిపెట్టాడు. రోజులు గడవటంతో ఒక్కసారిగా లింక్ పనిచేయకపోవడంతో మోసపోయినట్లు గుర్తించి పోలీసులను ఆశ్రయించాడు. కేసు నమోదు చేసిన సైబర్ క్రైం పోలీసులు నగదు బదిలీ అయిన బ్యాంక్ ఖాతాల ఆధారంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్‌టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన షేక్ సుభానిదిగా గుర్తించి సిబ్బందితో అక్కడికి చేరుకుని సుభానిని అదుపులోకి తీసుకున్నట్లు డిఎస్‌పి తెలిపారు. అతనితో పాటు అతనికి సహకరించిన అదే ప్రాంతానికి చెందిన దాసరి సునీల్‌కుమార్, సుదలగుంట్ల సాయికృష్ణలను అరెస్ట్ చేసి ఖమ్మం సైబర్ కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు. నిందితులను పట్టుకోవటంలో కిలకంగా వ్యవహరించిన సైబర్ క్రైం ఇన్స్‌స్పెకర్ యాసీన్ అలీ, ఎస్సైలు రంజిత్‌కుమార్, విజయ్‌కుమార్ స్టేషన్ సిబ్బందిని పోలీసు కమిషనర్ సునిల్‌దత్ ఈ సందర్భంగా అభినందించారు.

# ఐకెపిలో అక్రమాలు..!

(మొదటిపేజీ తరువాయి)
అధికారులు పాత్ర కూడా ఉందా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మండలంలో ఒక ప్రాంతాన్ని పర్యవేక్షణ చేస్తున్న సీసీ ఏకంగా రూ 57లక్షల వరకు స్వాహా చేస్తుంటే, ఆ రికవరీల గురించి బాధ్యత కలిగిన ఉన్నతాధికారులు తమకేమీ తెలియనట్లు నటించడం ఏమిటనే ప్రశ్నలు ప్రజలు నుండి ఉత్పన్నమౌతున్నాయి. ఈ వ్యవహారంలో ప్రధాన సూత్రదారిగా ఉన్న ఆ సీసీ దాదాపుగా మూడు నెలల నుండి విధులకు హాజరు కాకుండా తప్పించుకుని తిరగం కొసమెరుపు. మండలంలోని ఒకటి, రెండు కాకుండా అన్ని గ్రామ సమాఖ్యల్లో ఆర్థిక అక్రమాల జరగడం, ఆరంభంలోనే అధికారులు గుర్తించలేక పోవడం ఐకేపీ పర్యవేక్షణ తీరుకు ఈ వ్యవహారం అద్దంపడుతోంది. ఆ గ్రామ సమాఖ్యలో లెక్కలు చూసే బుక్ కీపర్ల పాత్ర కూడా ఉందనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ ఒక్కటే కాకుండా మండలంలో ప్రస్తుతం ప్రతి రోజు ఏదో ఒక గ్రూపులో అక్రమాలపై గొడవలు జరుగుతుండటం ఇప్పుడు చర్చకు దారి తీస్తుంది. ఇంకా మండలంలో ఏమి కుంభకోణాలు జరగాయే అని ఉన్నతాధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# జూన్‌లో మూడు నెలల రేషన్

**ప్రజాపక్షం/భద్రాద్రికొత్తగూడెం :** రానున్న వానా కాలాన్ని దృష్టిలో పెట్టుకుని జూన్ నెలలో ఆగస్టు నెల వరకు చౌకదుకాణాల ద్వారా సన్నబియ్యాన్ని ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు వచ్చే నెల 1వ తేది నుండి 30వ తేది వరకు జూన్, జూలై, ఆగస్టు నెలల రేషన్ ఇవ్వనున్నారు. తగిన ఏర్పాట్లు చేసుకోవాలని పౌరసరఫరాల అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 442 దుకాణాల్లో అన్నపూర్ణ కార్డులు 04,అత్యోందయ కార్డులు 18,880, ఫుడ్ సెక్యూరిటీ కార్డులు 2,76,762 కార్డులు కలిపి మొత్తంగా 2,95,646 కార్డులు ఉండగా, ఈ కార్డుదారులందరికీ మూడు నెలల పాటు రేషన్ బియ్యాన్ని జూన్‌లో అందించనున్నారు.

## అదుపుతప్పి...
# డివైండర్‌ను ఢీకొట్టి పల్టీ కొట్టిన కారు

**ప్రజాపక్షం/వైరా:** వైరాతో పాత బస్టాండ్ సెంటర్ వద్ద కారు అదుపుతప్పి డివైండర్‌ను ఢీకొట్టి రోడ్డుపై పల్టీకొట్టిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం ఆర్బి కొత్తూరు గ్రామానికి చెందిన మన్యంక సత్యనారాయణ, దేవప్రసాద్‌లు కారులో సామర్లకోట నుండి హైదరాబాద్ వెళుతుండగా సోమవారం ఉదయం వైరా పాత బస్టాండ్ సెంటర్ వద్ద కారు అదుపుతప్పి డివైదర్‌ను ఢీకొట్టి మూడు పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులకు గాయాలయ్యాయి. ప్రమాదం చూసిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించగా సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కారును ప్రక్కకు తీసి గాయపడి వారిని చికిత్స కోసం హాస్పిటల్‌కు పంపింఈ

# 30న జరిగే కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** గ్రామీణ ఉపాధి హామీ కూలీల వేతన బకాయిలను విడుదల చేయాలని, పట్టణ పేదలకు ఉపాధి పని కల్పించాలని కోరుతూ ఉపాధి హామీ చట్టం రక్షణ కోసం ఈనెల 30న ఖమ్మం కలెక్టరేట్ ముందు జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్. సోమవారం మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామ ఉపాధి హామీ కూలీల పని ప్రదేశాన్ని సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పని ప్రదేశంలో త్రాగు నీరు, నీడ కోసం టెంట్, మెడికల్ కిట్ వంటి కనీస సౌకర్యాలు కల్పించటం లేదన్నారు. పనికి సరిపడా పనిముట్లు ఇవ్వడం లేదని, కూలి డబ్బులు ఎప్పుడు వస్తాయో తెలియదని, పే స్లిప్పులు ఇవ్వడం లేదని ప్రతి విషయంలో పేదల పొట్ట కొట్టే విధంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు ఉన్నాయని, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బిజెపి ఎంపీలు, మంత్రులు ఈ విషయాలపై మాట్లాడడం లేదని, కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. తక్షణమే ఉపాది హామీ కూలీల కనీస సౌకర్యాలు, వసతులు కల్పించటంతో పాటు, పనికి తగ్గ వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆధార్ కార్డుతో లింకు, ఆన్లైన్ పేమెంట్ చెల్లింపులు, కొలతలు ఆధారంగా వేతనాలు ఇచ్చే పద్ధతిని రద్దు చేయాలన్నారు. పని దినాలు 200 రోజులకు కూలి రూ. 600 పెంచాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని వారిని పర్మినెంట్ చేసి జీతాలు పెంచాలని ఆయన కోరారు. వ్యవసాయ కూలీలందరికీ సంవత్సరానికి రూ.12 వేల వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు బెజవాడ లక్ష్మీ నారాయణ, జ్యోతి, వెంకట్ నారాయణ, నాగమణి, స్వరూప, రాధా, విజయ్ కుమారి, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన పోరాడేది ఎర్రజెండానే..



**- సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి దండి సురేష్**

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ప్రజలు, నిరుపేదల ఎదుర్కొంటున్న సమస్యలపై వారి పక్షాన అండగా నిలిచి పోరాడేది ఎర్రజెండానేనని సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి దండి సురేష్ అన్నారు. సోమవారం ఏదులాపురం మున్సిపాలిటీపరిధిలోని చిన్నతండలో మహాసభను భూక్య నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు...శ్రమ దోపిడీ అంతముందే వరకు భారత కమ్యూనిస్టు పార్టీ పోరాటాలు చేస్తుందన్నారు. కమ్యూనిస్టుల బలపడటం ద్వారానే న్యాయం జరుగుతుందన్న విశ్వాసం ప్రజలు, మేధావులే, రాజకీయవిశ్లేషకులు వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. కావున రాబోవు రోజులు ఎర్రజెండావేనని అందుకు తగ్గట్టుగా శ్రేణులు పని చేస్తూ ప్రజల అదరభిమానాలను చురుగొనేలా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన శాఖను ఏకగ్రీవంగా ఎనుకున్నారు. సిపిఐ శాఖ కార్యదర్శిగా భూక్య నాగరాజు, ఏఐటీయూసీ కార్యదర్శిగా బానోత్ సైదులు, మహిళా సంఘం సభ్యురాలిగా షేక్ రహేనాతో పాలు పలువురు సభ్యులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యుడు బానోత్ రాంకోటి, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, సిపిఐ నాయకులు రిటైర్డ్ ఆర్డిఓ పాండురంగ, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

**-అదనపు కలెక్టర్ శ్రీజ**

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ప్రజల అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా।। పి.శ్రీజ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు డా।। పి.శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలను తెలుపుతూ ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరిత గతిన పరిష్కరించాలని వారు తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన బి. సీతమ్మ, షేక్ రజియాసుల్తానా, ఎన్. సావిత్రి తమకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు రెండవ లిస్టులోకి వెళ్లాయని పంచాయతీ కార్యదర్శి చెబుతున్నారని తమకు మొదటి దశలోనే ఇండ్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేశారు. వేంసూరు మండలం కుంచపర్తి గ్రామానికి చెందిన కర్ణి దుర్గ తాను పూరి గుడిసెలో ఉంటున్నానని తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని దరఖాస్తు చేశారు. బోనకల్ మండలం తుతుకుంట్ల గ్రామానికి చెందిన పి. రాంబాబు గ్రామంలో ఉపాధి పనుల్లో స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ అక్రమాలకు పాల్పడ్డారని విచారణ జరిపించాలని కోరుతూ దరఖాస్తు చేశారు. తల్లాడ మండలం బాలపేట గ్రామానికి చెందిన జి. వీరయ్య తాను



2008 నుంచి గ్రామంలో ఉపాధి హామీ పథకం క్రింద సీనియర్ మేట్‌గా పని చేస్తున్నానని తనకు ఫీల్డ్ అసిస్టెంట్‌గా ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేశారు. సంబంధిత దరఖాస్తులను పరిశీలించిన అదనపు కలెక్టర్లు త్వరిత గతిన పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో ఎ. పద్మశ్రీ, డిఆర్‌డివో ఎన్. సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో అరుణ తదితరులు పాల్గొన్నారు.

# పచ్చిరొట్ట ద్వారా భూసారాన్ని పెంపొందించవచ్చు



**- మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ బైరు హరినాథ్‌బాబు**

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** పచ్చిరొట్ట ద్వారా భూసారం పెరగడంతో అధిక దిగుబడి వస్తుందని మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ బైరు హరినాథ్‌బాబు అన్నారు. సోమవారం ఏదులాపురంమున్సిపాలిటీపరిధిలోని ఏదులాపుం పిఏసియస్ సొసైటీ ఆధ్వర్యంలో రైతులు జనుములు, జీలుగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ హరినాథ్‌బాబు మాట్లాడారు...రైతులు రసాయన ఎరువులు ఇష్టారాజ్యంగా వాడటం వలన నేల ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. దీంతో పంటకు బలాన్ని చేకూర్చే భూసారం తగ్గి దిగుబడిరాక రైతులు నష్టపోవడం జరుగుతుందన్నారు. కావున భూసారం పెంచే జనుములు, జీలుగులను రైతులు భూమిలో కలియదున్నుకోవాలని సూచించారు. 50శాతం రాయితీపై సొసైటీలో అందుబాటులో ఉన్నాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దిమల్లారెడ్డి, ఏదులాపురం సొసైటీ చైర్మన్ జర్పుల లక్ష్మన్, మద్దులపల్లి మార్కెట్ డైరెక్టర్ తేజావత్ పంతుల్‌నాయక్, పాలేరునియోజకవర్గ ఆత్మ డైరెక్టర్ ఎన్‌పీ చారి, కూసుమంచి ఏడిఏ సరిత, ఏఓ ఉమానాగేష్, సిఈఓ మొహ్మద్‌అలీ, ఏఈఓలు పాల్గొన్నారు.

# ఏఐకెఎస్ రఘునాథపాలెం మండల కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** అఖిల భారత ఐక్య రైతు సంఘం రఘునాథపాలెం మండల కమిటీని ఎన్నుకున్నారు. సోమవారం మండల పరిధిలోని చింతగుర్తి గ్రామంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం రఘునాథపాలెం మండల ప్రథమ మహాసభ నిర్వహించారు.ఈ మహాసభలో 13 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా షేక్ మదార్ సాహెబ్, కుప్పాల చిన్న రామారావు లతో పాటు పలువురిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా షేక్ మదార్ సాహెబ్ అధ్యక్షతన జరిగిన సభలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మలీదు నాగేశ్వరరావు, ఆవుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో రైతుల సాగు భూములకు సాగునీటిని అందించాలని, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలన్నారు. సీతారామ ప్రాజెక్టు పూర్తి చేసి మండలానికి సాగునీటిని అందించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు ఎంఎస్‌పి గ్యారెంటీ చట్టం తీసుకురావాలని, స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని తెలిపారు. రైతులకు ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పనిముట్లను ఉచితంగా అందించాలని, నకిలీ విత్తనాలు, పురుగు మందులను విక్రయిస్తున్నా దళారులను



అరికట్టాలన్నారు. పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజన, గిరిజనేతర పేదలకు పట్టాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుర్రం అచ్చయ్య, కోలేటి నాగేశ్వరరావు, ఆవుల మంగతాయి, ఝాన్సీ, కేలోత్ లక్ష్మణ్, దరావత్ లక్ష్మణ్, గుగులోత్ తేజ, కూరాకుల నర్సయ్య, గుగులోత్ లచ్చు, ముత్తిలింగం, ఆడెపు సత్యం, లింగబోయిన నాగేశ్వరరావు, రామయ్య, సంగయ్య, రామ్మూర్తి, నాగేశ్వరరావు, వెంకన్న, గోపి తదితరులు పాల్గొన్నారు.

# మే 28న జాబ్‌మేళా నిర్వహణ

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని నిరుద్యోగ యువకులకు ప్రైవేటు రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 28న జాబ్‌మేళాను నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎన్. మాధవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 28న బుధవారం ఉదయం 10 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఏయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల్ సెంటర్ మేనేజర్, ఈఆర్‌వో, ఎల్‌పివో సంబంధిత 20 ఖాళీల ఉద్యోగాలకు 18 నుంచి 35 ఏళ్ల వయస్సు, ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ అర్హత గల పురుష అభ్యర్థులు, శ్రీరామ్ చిట్స్ అండ్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటీవ్ సంబంధిత 50 ఖాళీల ఉద్యోగాలకు 20 నుంచి 35 ఏళ్ల వయస్సు, డిగ్రీ అర్హత గల పురుష అభ్యర్థులు అర్హులని ఇట్టి ఉద్యోగాలు ఖమ్మంనందు ఉన్నాయని ఎంపికైన వారికి వేతనం రూ. 15వేల నుంచి రూ. 20వేల వరకు ఉంటుందన్నారు. మొత్తం 70 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వారు తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్‌మేళాకు హాజరు కావాలని ఆమె ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రజావాణిలో 30 దరఖాస్తులు

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :**




ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ అభిషేక్ అగస్త్య పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీక రించారు. సోమవారం నిర్వహించిన ప్రజా వాణిలో కమిషనర్ అభిషేక్ అగస్త్య పాల్గొని వినతులను స్వీకరించి దరఖాస్తుదారులతో చర్చించారు. వారి సమస్యలను తెలుసుకుని సంబంధిత శాఖల అధికారులతో తక్షణమే పరిష్కారమయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును జాగ్రత్తగా పరిష్కరించాలన్నారు. రామన్నపేటకు చెందిన అశోక్ ఇంటి నెంబర్ తప్పుగా ఉందని దరఖాస్తు చేశారు. యుపిహెచ్ కాలనీకి చెందిన లక్ష్మాచారి తనకు ఇంటి పన్ను ఎక్కువగా వస్తుందని ఫిర్యాదు చేశారు. 17వ డివిజన్‌కు చెందిన వ్యక్తి తమ ప్రాంతంలో చెట్లు రోడ్ల మీదకు వచ్చి రాకపోకలకు అంతరాయం కలుగుతుందని దరఖాస్తు చేశారు. ఎల్ఆర్ఎస్‌కు సంబంధించి పలువురు దరఖాస్తు చేశారు. దరఖాస్తులను పరిశీలించి సత్వరమే చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను కమిషనర్ ఆదేశించారు. ప్రజావాణిలో రెవెన్యూకు సంబంధించి 19, టౌన్ ప్లానింగ్‌కు సంబంధించి ఏడు, శానిటేషన్‌కు సంబంధించి రెండు, ఇంజనీరింగ్ శాఖకు సంబంధించి రెండు మొత్తం 30 ఫిర్యాదులు వచ్చాయి.

# శానిటేషన్ కార్మికులకు శిక్షణ

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :**



ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్‌లో శానిటేషన్ కార్మికులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయంలో కార్పోరేషన్ ఆధ్వర్యంలో నమస్తే సంస్థ సహకారంతో నగర శుభ్రతా సిబ్బందికి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. మురుగునీటి వ్యవస్థను సురక్షితంగా నిర్వహించడం, స్లడ్జ్ శుభ్రం చేయడం, శుభ్రత పనులకు అవసరమైన పరికరాల వాడకం, ప్రమాదాలను ఎలా నివారించుకోవాలి అనే అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. శానిటేషన్ సిబ్బందికి మురుగు లైన్లు ఎలా శుభ్రం చేయాలో ప్రత్యక్షంగా చూపిస్తూ శిక్షణనిచ్చారు. గ్లోవ్స్, బ్లూట్లు, మాస్కులు, ప్రొటెక్షన్ డ్రెస్ వంటివి ధరించడం వల్ల ఆరోగ్య సమస్యలు రాకుండా చూసుకోవచ్చునన్నారు. విష వాయువుల ప్రమాదాల గురించి వాటిని గుర్తించే గ్యాస్ డిటెక్టర్లు, ఇతర భద్రతా పరికరాలు ఎలా ఉపయోగించాలో శిక్షణ లో నేర్పారు. శిక్షణలో భాగంగా జాతీయ సఫాయి కర్మాచారి ఆర్థిక అభివృద్ధి సంస్థ (ఎన్ఎస్‌కెఎఫ్‌డిసి) అందిస్తున్న ఆర్థిక సాయం నైపుణ్యాభివృద్ధి పథకాల గురించి అవగాహన కల్పించారు. ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు తమకు ఎంతగానో ఉపయోగపడతాయని శానిటేషన్ కార్మికులు తెలిపారు.

# యువ చైతన్య సైకిల్ యాత్రను జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/ తల్లాడ :** ప్రజాతంత్ర యువజన సమైఖ్య(డివైఎఫ్ఐ) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యువ చైతన్య సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సత్తెనపల్లి నరేష్ పిలుపునిచ్చారు. సోమవారం తల్లాడలో మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విచ్చలవిడిగా ఏరులై పారుతున్న డ్రగ్స్, గంజాయి, మద్యం, గుట్కా, ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్, మాదక ద్రవ్యాలను నిషేదించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలో మినీ పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అర్హులైన యువతీ యువకులకు ఎటువంటి షరతులు లేకుండా యువ వికాసం పథకం ద్వారా రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధనకై జూన్ 1 తేదీన తల్లాడ మండలంలోకి వస్తున్న యువ చైతన్య సైకిల్ యాత్రలో యువతీ, యువకులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## హరీష్‌కు సన్మానం



**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరు పోలీస్ స్టేషన్ నుండి ఖమ్మం పోలీస్ కమీషనరేట్ కు బదిలీ అయిన జి. హరీష్ కు మణుగూరు డివి స్పి. వి. రవీంద్ర రెడ్డి, సీఐ వెంకటేశ్వరరావు, మణుగూరు డిఎస్పి ఆఫీసు సిబ్బంది సామల వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్, రాజ్ కుమార్ కానిస్టేబుల్, వేణు కానిస్టేబుల్, శంకర్ హోమ్ గార్డ్ తదితరులు మణుగూరు డిఎస్పి ఆఫీసు నందు ఘనంగా సన్మానం చేసి వీడ్కోలు పలికారు.

## మృతుల కుటుంబాలను ఓదార్చిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/సత్తుపల్లి :** సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలం జయలక్ష్మి పురం గ్రామంలో ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదం లో మృతి చెందిన నగరకంటి నాగరాజు (38), బొల్లి పొగు కృష్ణ కుమార్ (13)ల మృత దేహాలను సత్తుపల్లి ప్రభుత్వ ఆసు పత్రిలోని మార్చురిలో ఉంచగా విష యం తెలుసుకున్న సత్తుపల్లి శాసన సభ్యురాలు డా.మట్టా రాగమయి దయానంద్ సోమ వారం ప్రభుత్వం ఆసుపత్రికి చేరుకుని నాగరాజు, కృష్ణల మృతదేహాలను సందర్శించి, నివాళ్ళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ జేసి, ఓదార్చారు.అనంతరం గ్రామ పెద్దలను ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట నాయకులు పింగుల సామ్యేల్, ఐ.శ్రీను, జీవన్ తదితరులున్నారు.

## నిరుద్యోగ యువతకు ఉపాధి జాబ్ మేళా నిర్వహించాలి



**ప్రజాపక్షం/మణుగూరు:** సింగరేణి సహకారంతో మణుగూరు లో కూడా నిరుద్యోగ యువతకు ఉపాధి జాబ్ మేళా నిర్వహించేలా ఎమ్మెల్యే చొరవ చూపాలని కోరుతూ సోమవారం ఐవి ఫ్‌టియు ఆధ్వర్యంలో పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు మణుగూరు ఏరియా అధ్యక్షులు అంగోత్ మంగీలాల్ మాట్లాడారు. అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అన్నారు పెద్దలు. నిరుద్యోగులకు ఉపాధి దొరికితే వారికి వారి కుటుంబానికి జీవితాంతం అన్నదానం చేసినట్లే. ఈ కాన్సెప్ట్ తో సింగరేణి సిఎండి ఎం బలరాం (ఐఆర్ఎస్) ప్రభుత్వ సహకారంతో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చొరవతో ఆర్జీ 1 జిఎం డి లలిత్ కుమార్ ప్రత్యేక కృషితో సింగరేణి ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీ గోదావరిఖనిలో వైరా ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు 24వ తేదీ ఖమ్మం జిల్లా వైరాలో నిరుద్యోగుల ఉపాధి కల్పనకు జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించారన్నారు.. ఇదే స్ఫూర్తితో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చొరవతో మణుగూరులో కూడా సింగరేణి ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తే ఈ ప్రాంత నిరుద్యోగులకు కూడా ఎంతో మేలు చేసినవారవుతారన్నారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినందుకు ఆయనకు మంగీలాల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల శివ రామకృష్ణ, నాగేశ్వరరావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆటల పోటీలు



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భముగా జనరల్ మేనేజర్ కొత్తగూడెం ఏరియా ఎం.షాలేం రాజు ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియాలోని మహిళలకు 26 నుండి 28 వరకు ఆటల పోటీలు నిర్వహించదలచారు. అందులో భాగంగా సోమవారం నాడు గౌతంపూర్, తిలక్ నగర్ మహిళలకు ఆటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిజిఎం పర్సనల్, బి.శివ కేశవ రావు హాజరై ఈ ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలలో గెలుపొందిన మహిళలకు జూన్ 2వ తేదీన రుద్రంపూర్ ప్రగతి వనం నందు నిర్వహించబడే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో బహుమతులు ప్రధానం జరుగుతుందని అయన చెప్పారు. ఈ కార్యక్రమం లో సీనియర్ పి.ఓ.మజ్జి మురళీ, సేవకోఆర్డినేటర్ సి.హెచ్.సాగర్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జె.రాంబాబు, స్పోర్ట్స్ మెంబర్స్ కె.శ్రీనివాస్ రెడ్డి సేవ సెక్రెటరీ వై.అనిత సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# ఐక్య ఉద్యమాలతోనే సమస్యల పరిష్కారం

**-ఏఐటియూసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు**



**ప్రజాపక్షం/కామేపల్లి:** దేశంలో ఐసిడిఎస్ పరిరక్షణ ద్వారా మతా శిశు సంక్షేమంగా ఉండాలి అంటే కేంద్రాలలో అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ భద్రతతో ఉండాలని హక్కుల కోసం ఐక్య ఉద్యమాల ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని ఏఐటియూసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు అన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ స్థాయి అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ అసోసియేషన్ కార్యకర్తల శిక్షణా తరగతులు మండలంలోని గోవింద్రాల బంజరలో సోమవారం జరిగాయి. ఈ శిక్షణ తరగతులలో పాల్గొన్న సింగు నర్సింహారావు మాట్లాడుతూ 1975లో దేశంలో ఐసిడిఎస్‌ను ఏర్పాటు చేసి మాతా, శిషు సంరక్షంగా ఉండాలని గర్భిణీ శిశు మరణాలు లేని దేశంగా అభివృద్ధి కావాలి అనే సంకల్పంలో కృషి చేస్తున్న అంగన్వాడీ టీచర్, హెల్పర్స్ కృషి ఫలితంగా మరణాలు శాతం తగ్గిందన్నారు. 50 ఏళ్ళుగా అంగన్వాడీ టీచర్స్‌గా వర్కర్స్ పని చేస్తున్న గౌరవ వేతనం పేరుతో చాలి చాలని వేతనంతో శ్రమ దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నో రకాల అదనపు పనులు టీచర్స్‌పై మోపుతున్నారని ఆన్ లైన్ పేరుతో 24 గంటలు పని మోపుతున్నారని తక్షణమే అదనపు పనులు రద్దు చెయ్యాలన్నారు. ఈ తరగతులలో అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నరాటి ప్రసాద్ మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లను హెల్పర్లను ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం 26వేలు ఇవ్వాలని బేసిక్ పే వేతనాలు అందించాలని, పిఎఫ్, గ్రాడ్యూటీ, ఆరోగ్య భీమా, ఇన్సూరెన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ కార్యదర్శి సిహెచ్ సీతామహాలక్ష్మి, ఝాన్సీ, ఆదిలక్ష్మి, మరియమ్మ, లక్ష్మి, ఉషా, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు పరిశీలించి పరిష్కరించాలి

**- అదనపు కలెక్టర్ వేణుగోపాల్**



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** ప్రజావాణికిలోవచ్చిన ప్రతీ దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాలరావు అన్నారు. సోమవారం ఐడిఓసిలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి హాజరైన ఆయన జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి విన్నపాలు స్వీకరించారు. అనంతరం వాటిని పరిశీలించి ఆయా శాఖల అధికారులకు బట్వాడా చేశారు. అనంతరం మాట్లాడుతూ అధికారుల మీద నమ్మకంతో పలు ప్రాంతాల నుండి వ్యయ ప్రయాసలకు ఓర్చి ఇక్కడిదాకా వచ్చిన సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకంతో దరఖాస్తులు సమర్పిస్తుంటారని, వారి నమ్మకాన్ని ఒమ్ముచేయరాదన్నారు. ప్రజలకు సేవలు అందించేందుకే ప్రభుత్వాధికారులు ఉన్నదనే విషయాన్ని ఎట్టి పరిస్థితుల్లో విస్మరించరాదని అన్నారు. వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పకుండా రిజిష్టర్‌లో నమోదు చేయాలన్నారు. పరిష్కారానికి నోటుకోని వాటిపై సమగ్ర, సవివరణ నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతీ ఒక్కరికీ అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేద ప్రజల అభ్యున్నతే కాంగ్రెస్ లక్ష్యం



**ప్రజాపక్షం/కామేపల్లి:** పేద ప్రజల అభివృద్ధి సంక్షేమమే ఇందిరమ్మ ప్రభుత్వ ధ్యేయమని పేదల ప్రజలకు అండగా ఉంటామని ఇల్లందు ఎంఎల్ఏ కోరం కనకయ్య అన్నారు. సోమవారం కామేపల్లి రైతు వేదికలో సీఎం సహాయ నిధి రిలీఫ్ ఫండ్ చెక్కులను శాసన సభ్యులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలకులు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దివాళ తీయించారని, అందిన కాడికి మంత్రులు, ప్రజాప్రతినిధులు దోచుకుని తిన్నారని ఆరోపించారు. ఇది చాలదన్నట్లు ప్రభుత్వంపై అర్ధం పర్ధం లేని విమర్శలు చేస్తున్నారని అన్నారు. గత పాలకులు కుంభకోణాల్లో కూరకుపోయారని వారిని ఎవరు కాపాడలేరని వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్న ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతుందని తెలిపారు. నిరుద్యోగుల కోసం రాజీవ్ యువ వికాసం పథకం రూపొందించామని అన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర రైతు కమిషన్ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, తహసీల్దార్ సుధాకర్, ఎంపీడీవో రవీందర్, ఏవో తారా దేవి, ఎస్ఐ సాయి కుమార్, కామేపల్లి సొసైటీ ఛైర్మన్ పుచ్చకాయల వీరభద్రం, కామేపల్లి సొసైటీ వైస్ ఛైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు గబ్రూ నాయక్, బావ్‌సింగ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, సునీత లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు డి సత్యనారాయణ, ఆర్ గోపిరెడ్డి, చల్లా మల్లయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు దొడ్ల వేణు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, గుగులోతు రవి, తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి నిర్మాణంలో బయటపడుతున్న నాణ్యత లోపాలు



**ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి:** మండల పరిధిలోని మర్రిగూడెం గ్రామ శివారు ప్రాంతంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ కాలువపై నిర్మించినటువంటి బ్రిడ్జి నిర్మాణంలో నాణ్యత లోపాలు ఒకటోకటిగా బయటపడుతున్నాయి. గత కొంత కాలం క్రితం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వివిధ శాఖల మంత్రులతో కలిసి సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ కాల్వపై ట్రైల్ రన్‌ను నిర్వహించారు. ఆ సమయంలో నిర్మించి ఉన్నటువంటి బ్రిడ్జి కింద భాగంలో చాలా వరకు వరద కోతకు గురి అయింది. ఇది ఇలా ఉండగా రానున్న రోజుల్లో వర్షాకాలం ప్రారంభం కావడంతో ఈ కాలువలో వరద నీరు ఎక్కువగా పోటేత్తే అవకాశం ఉంటుంది. ఈ క్రమంలో బ్రిడ్జి నిర్మాణంలో లోపాల వలన పిల్లర్ కింది భాగంలో ఉన్నటువంటి కాంక్రీట్ కొట్టుకుపోతే పిచ్చి ఉంటుందా కొట్టుకుపోతుందా అనేటువంటి అపోహలు గ్రామ ప్రజల్లో వినిపిస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి బ్రిడ్జి నిర్మాణంలో ఉన్నటువంటి లోపాలను సరి చేస్తే రాబోయే నష్టాన్ని అరికట్టడానికి వీలుంటుందని, ఏం కాదులే అని వదిలేస్తే ఇప్పటికే ఈ కాలవ నిర్మాణంలో శ్లోపులు కొట్టుకుపోయి పుడిపోయి లక్షల రూపాయల ప్రజాధనం నీటి పాలవుతుందని, దీనిపై అంచనా వేయడానికి కూడా ఇప్పటి వరకు అధికారులు స్పందించలేదు. ఈ ధోరణి ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో వరద నీటికి పోసిన శ్లోకులు బ్రిడ్జిలు కొట్టుకుపోయే ప్రమాదం ఉందని సంబంధిత అధికారులు స్పందించి వీటిపై తగిన చర్యలు తీసుకొని జరిగే నష్టాన్ని నివారించే దిశగా పనులు చేపట్టాలని నాణ్యత లేకుండా నిర్మించి ప్రజాధనం దుర్వినియోగం చేసినటువంటి కాంట్రాక్టర్లపై కేసులు పెట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

**-గేటు మీటింగ్ కార్యక్రమంలో కార్మికులు**




**ప్రజాపక్షం/బూర్గంపాడు:** ఐటిసి పిఎస్‌పిడి కర్మాగారంలో కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని ఐఎన్‌టియుసి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోనె రామారావు, యారం పిచ్చిరెడ్డిలు అన్నారు. సోమవారం సారపాకలోని ఐటిసి కర్మాగారంలో అన్ని షిఫ్ట్‌లలో ఐఎన్‌టియూసి మిత్రపక్షాల ఆధ్వర్యంలో సమస్యలపై యాజమాన్యాన్ని, రికగ్నైసేడ్ యూనియన్ను ప్రశ్నిస్తూ గేటు మీటింగ్ నిర్వహించారు. ఈ మీటింగ్‌లో కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగాల భర్తీ వెంటనే పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న ప్రొమోషన్ ప్రక్రియ పూర్తి చేయాలని, 13వ వేతన ఒప్పందంలోని పెండింగ్ సమస్యలు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. గుర్తింపు యూనియన్ ఆగడాలు రోజుకు రోజు శృతిమించి పోతున్నాయన్నారు. 13వ వేతన ఒప్పందం ఇన్ టైం అగ్రిమెంట్ అని చెప్పి ప్రస్తుత గుర్తింపు కార్మిక సంఘం వేతన ఒప్పంద కాలం 4 సంవత్సరాలు పూర్తి కావస్తున్నప్పటికీ ఒప్పందంలో రాసుకున్న సమస్యలు ఇప్పటికీ పరిష్కరించకపోవటానికి యాజమాన్యం గుర్తింపు సంఘం మధ్య చీకటి ఒప్పందాలే కారణమన్నారు. అనంతరం నిరసనగా ఐటిసి అడ్మిన్ బ్లాక్ ముందు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని గుర్తింపు సంఘానికి, యాజమాన్యానికి వ్యతిరేకంగా భారీ నినాదాలతో నిరసన తెలిపారు. అదే విధంగా రాసుకున్నటువంటి ఎన్నో సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని అవన్నీ త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల నివాసానికి నూతన క్వార్టర్స్ నిర్మాణం, ప్రస్తుతం ఖాళీగా ఉన్న పాత కోటర్స్‌కి కౌన్సిలింగ్ చేసి కార్మికులకు ఇప్పించాలని, ఇలా పెండింగ్ సమస్యలు చాలా ఉన్నాయని, అవి త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఐఎన్‌టియూసి మిత్రపక్షాల నాయకులు, కార్యవర్గ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలపై కేంద్ర బృందం పరిశీలన





**ప్రజాపక్షం/చంద్రుగొండ:** కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై క్షేత్రపరిశీలన చేసేందుకు వచ్చిన కేంద్ర రూరల్ డెవలప్మెంట్ అధికారుల బృందానికి పెన్షన్లు రెండు సంవత్సరాలుగా రావడం లేదని వితంతువులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని తిప్పనపల్లి గ్రామానికి కేంద్ర ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో ఏ విధంగా అమలు అవుతున్నాయో పరిశీలించేందుకు సోమవారం కేంద్ర రూరల్ డెవలప్మెంట్ అధికారుల బృందం బాధ్యులు అండర్ సెక్రటరీ(రూరల్ డవలప్మెంట్) రాకేష్ కుమార్, సెక్షన్ అధికారి అర్జిత్ కుమార్‌లు పర్యటించారు. ఉపాధి హామీ పథకంలో పనుల నిర్వహణ, వేతనాల పంపిణీపై కూలీలతో ప్రత్యేకంగా సమావేశం అయి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తిప్పనపల్లి పంచాయితీ కార్యాలయంలో కేంద్ర బృందానికి రెండు సంవత్సరాలుగా కొత్త పెన్షన్లు రావట్లేదని వితంతువులు, ఒంటరి మహిళలు, వృద్ధులు తెలపడంతో, కేంద్రం బృందం ఒక్కసారిగా అవాక్కైనారు. జిల్లా అధికారులు డిఆర్‌డిఓ విద్యచందనను వివరణ కోరగా ప్రభుత్వం నుండి పెన్షన్ల అనుమతి రావడం లేదన్నారు. పెన్షన్ల సైట్ పని చేయడం లేదని, దీంతో కేంద్ర బృందం సమస్యను కేంద్ర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని, పెన్షన్ దారులకు హామీ ఇచ్చారు. ఇక్కడ నుండి నర్సరీలను పరిశీలించారు. ఎస్‌హెచ్‌జి లోను, పథకాల అమలును పరిశీలించారు. రావికంపాడు గ్రామంలో సైతం కేంద్ర బృందం పర్యటించారు. ఉపాధి హామీ పథకంలో పనిముట్లు ఇవ్వడం లేదని కూలీలు తెలిపారు. ఉపాధి హామీ పథకం పనులు జరిగే చోట నీడ, నీరు వంటి ఏర్పాట్లు సక్రమంగా చేయటం లేదన్నారు. ఈకార్యక్రమంలో డిఆర్‌డిఓ విద్యచందన, జెడ్‌పి సీఈవో నాగలక్ష్మి, అడిషినల్ పిడి రవి, పిఆర్ డిఈ సైదుల్ రెడ్డి, ఎంపీడీవో అశోక్, ఎంపీవో ఖాన్, ఏపిఎం సంతోష్, ఇతర మండల అధికారులు పాల్గొన్నారు.

# పోలీస్ పహారాలో రోడ్డు విస్తరణ పనులు



**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** అశ్వారావుపేట నియోజకవర్గం కేంద్రంలోని రోడ్డు విస్తరణ పనులు ముందుకు సాగకపోవటంతో సోమవారం పోలీస్ పహారాలో పనులను చేపట్టారు. పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ రింగ్ రోడ్ భగత్ సింగ్ సెంటర్ ఆర్‌అండ్‌బి అతిధి గృహం రోడ్లో గత కొంతకాలంగా ఇరువైపులా వ్యాపారులు రోడ్డును పూర్తిగా ఆక్రమించి దుకాణాలు ఏర్పాటు చేయడంతో గత కొన్నిరోజుల నుండి మున్సిపాల్టీ, ఆర్‌అండ్‌బి అధికారులు, పోలీసులు సైతం రోడ్డు విస్తరణ పనులకు ఇబ్బంది లేకుండా తొలగించాలని చెప్పినప్పటికీ వ్యాపారుల్లో ఏ మాత్రం చలనం లేకపోవడంతో పోలీసులు రంగ ప్రవేశం చేయాల్సి వచ్చింది. దీంతో రింగ్ రోడ్డు సెంటర్ నుండి ఆర్‌అండ్‌బి అతిధి గృహం వరకు పోలీసుల పహారిలో మూడు జెసిబిల ద్వారా ఆక్రమణలు తొలగించి మట్టిని బయటకి డంప్ చేశారు. దీంతో కొందరు వ్యాపారులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భద్రాచలం రోడ్‌లోని డబ్బు, పలుకుబడి కలిగిన రాజకీయ వేత్తల షాపుల వద్ద నిబంధనలకు లోబడి డ్రైనేజిలు ఏర్పాటు చేశారని, పేదలు, బడుగులు, బలహీన వర్గాలకు చెందిన వారి పట్టాభూముల్లో సైతం రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ఉన్నప్పటికీ పోలీసులు దగ్గరుండి పనులను చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసినప్పటికీ అధికారులు చేయాల్సిన పనులను చేసుకుంటూ వెళ్లారు. ఇదిలా ఉంటే కమ్యూనిటీ హెల్ సెంటర్ సమీపంలోని తమకు సంబంధించిన భూమి అంటూ పేరాయిగూడెం గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు రోడ్డు పక్కన తాటి వాసాలతో షాపులు ఏర్పాటు చేసుకునే ప్రయత్నం చేశారు. దీంతో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అధికారుల ఫిర్యాదుతో అక్కడికి చేరుకున్న అధికారులు రంగంలోకి దిగి కర్రలతో ఏర్పాటు చేసిన షెడ్లను తొలగించి వేశారు. అదేవిధంగా సిపిఐ కార్యాలయం రింగ్ రోడ్డు ముఖ్య కూడలిలో ఉంది. అయితే ఆర్‌అండ్‌బి శాఖ అధికారుల నిబంధనల ప్రకారం పార్టీ కార్యాలయం లోబడే ఉన్నప్పటికీ కొందరు వ్యక్తులు ఈ కార్యాలయానికి తొలగించేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. దానిని ప్రతిఘటించేందుకు ఆ పార్టీ శ్రేణులు సుమారు 500మందికిపైగా కార్యాలయానికి రావడంతో అధికారులు పనులను తాత్కాలికంగా నిలిపివేయటం గమనార్హం. పట్టణంలో అనేక చోట్ల నిబంధనల ప్రకారం డ్రైనేజి నిర్మాణాలు చేపట్టారని, మరికొన్ని చోట్ల ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు స్పందించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిబంధనలకు లోబడే రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని బాధితులు కోరుతున్నారు.

## నైపుణ్య అభివృద్ధి శిక్షణకు దరఖాస్తు చేసుకోండి



**ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి:** అన్నపురెడ్డిపల్లి మండలం ఉన్నతి ఫౌండేషన్ ద్వారా నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమం దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ టి బాల రాజు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల నందు చదువుకున్నటువంటి విద్యార్థులు, 18 సంవత్సరాలు నిండిన, 25 సంవత్సరాలలోపు వయసు కలిగి వారు ఈ శిక్షణకు అర్హులని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం 45రోజుల పాటు జరుగుతుందని, అనంతరం మల్టీ నేషనల్ కంపెనీలో ఉద్యోగం కల్పించే అవకాశాలు కూడా ఉన్నాయని ఈ శిక్షణ పొందుటకు విద్యార్హతలు పదవ తరగతి ఐటిఐ పాలిటెక్నిక్ డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నటువంటి వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, దరఖాస్తులు చేసుకునే వారు ఈనెల 30 వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని వివరాల కొరకు ఈ 9959226851 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

## రాధమ్మకు ఘనంగా నివాళి



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** మండల పరిధిలోని కాకర్ల గ్రామంలో జూలూరుపాడు సొసైటీ ఛైర్మన్ చీమలుపాటి భిక్షం సతీమణి రాధమ్మ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. కాగ సోమవారం వారి నివాసానికి వెళ్లి రాధమ్మ చిత్రపటానికి ఘనంగా వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు చావా వెంకట రామారావు, తదితర నాయకులు ఉన్నారు.

## నాలుగో రోజు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ



**ప్రజాపక్షం/ములకలపల్లి:** తాళ్లపాయ రాచన్నగూడెం గ్రామ పంచాయితీలలో ఇందిరమ్మ ఇళ్లకు ఎంపికైన లబ్దిదారులకు ఎంఎల్ఏ జారే ఆదినారాయణ ఆదేశాల మేరకు పట్టాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ములకలపల్లి మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు బత్తుల అంజి, ఎంపీడీవో రేవతి, గ్రామ సెక్రటరీ, స్పెషల్ ఆఫీసర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మాజీ సర్పంచు కారం సుధీర్ కుమార్, కీసరి సమ్మయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ములకలపల్లి మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ సభను వ్యతిరేకించిన గ్రామస్తులు




**ప్రజాపక్షం/దమ్మపేట:** దమ్మపేట మండలం జగ్గారంలో సీతారామ ప్రాజెక్ట్ డిస్ట్రిబ్యూటర్ కెనాల్స్ నిర్మాణం కోసం చేపట్టనున్న 43.2 ఎకరాల భూసేకరణ కోసం ఏర్పాటు చేసిన పీసా గ్రామసభ ఎలాంటి తీర్మానం లేకుండానే అర్ధాంతరంగా నిలిచిపోయింది. పంచాయితీ పరిధిలోని 5 గ్రామాలకు చెందిన గ్రామస్థులు గతంలో కోల్పోయిన భూములకు ఇప్పటివరకు ఒక్క రూపాయి ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందలేదు. మరో సారి ప్రభుత్వ అధికారుల మాటలు నమ్మి మోసపోయేందుకు సిద్ధంగా లేమని గ్రామస్థులు తేల్చిచెప్పారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు




**ప్రజాపక్షం/సుజాతనగర్:** నకిలీ విత్తనాలు అమ్మితే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి జి నర్మదా తెలిపారు. సోమవారం మండలంలోని సీతంపేట గ్రామంలోని శ్రీ ఆంజనేయ ట్రేడర్స్ ఆరాధ్య ఆర్యన్ ట్రేడర్స్ ను సుజాతనగర్ ఎస్సై మాలోత్ రమాదేవి కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలను మాత్రమే డీలర్స్ విక్రయించాలని సూచించారు. గ్రామాలలో అమాయక రైతులకు బయట వ్యక్తులు వచ్చి విత్తనాలు అమ్ముతామని ఎవరైనా వస్తే తమకు సమాచారం అందించాలని తెలిపారు. అనంతరం షాప్‌లలో ఉన్న విత్తన ప్యాకెట్లు రిజిస్టర్ లో స్టాక్ బోర్డులు ధరల పట్టికను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంతరాయాలను గుర్తించేందుకు ఎఫ్‌పిఐలు ఏర్పాటు

**-విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాసాచారి**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడిన భాగాలను త్వరితగతిన గుర్తించేందుకు ఫాల్ట్ ప్యాసేజ్ ఇండికేటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఖమ్మం సర్కిల్ విద్యుత్ శాఖ ఎస్ఈ ఇనుగుర్తి శ్రీనివాసాచారి సోమవారం తెలిపారు. 33కెవి, 11కెవి ఫీడర్లకు సంబంధించి బ్రేక్‌డౌన్, ప్రకృతి వైపరీత్యాలు, సాంకేతిక కారణాల వల్ల లైన్ మొత్తం తనిఖీ చేసే అవసరం లేకుండా విద్యుత్ అంతరాయాన్ని కలిగిన భాగాన్ని ఫాల్ట్ ప్యాసేజ్ ఇండికేటర్ (ఎఫ్‌పిఐ)లు విభజిస్తుందని ఆయన తెలిపారు. తద్వారా అంతరాయం ఏ భాగంలో జరిగిందనే విషయాన్ని వెంటనే విశ్లేషించి అక్కడకు వెళ్లి విద్యుత్ పునరుద్ధరణ చర్యలు చేపట్టడం ద్వారా విద్యుత్ అంతరాయాల సమయాన్ని గణనీయంగా తగ్గించవచ్చునన్నారు. ఇట్టి ప్రాముఖ్యత గల ఫాల్ట్ ప్యాసేజ్ ఇండికేటర్లను 33 కెవి, 11 కెవి విద్యుత్ లైన్లలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు జిల్లాలోని 18 ఫీడర్లలో ఎఫ్‌పిఐలను బిగించడానికి సాంకేతికంగా 75 ప్రదేశాలను గుర్తించి సంబంధిత ప్రతిపాదనలు మంజూరు చేయడం జరిగిందన్నారు. మొట్టమొదటి సారిగా మధిర నుంచి ఎర్రుపాలెం వరకు వెళ్లే 40 కిలో మీటర్ల 33కెవి లైన్‌లో ఐదు ప్రదేశాల్లో , 33/11 కెవి సబ్ స్టేషన్ జానకిపురం నుంచి వెలువడే గొల్లపూడి ఫీడర్‌లో మరో ఐదు ప్రదేశాల్లో ఎఫ్‌పిఐలు ఏర్పాటు చేశామన్నారు. వాటిని సోమవారం పర్యవేక్షించడం జరిగిందని త్వరలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఫాల్ట్ ప్యాసేజ్ ఇండికేటర్లు పెట్టడం వల్ల విద్యుత్ అంతరాయం కలిగిన భాగాన్ని త్వరితగతిన గుర్తించి విద్యుత్ సరఫరా పునరుద్ధరణను వేగవంతంగా చేపట్టేందుకు దోహదపడుతుందన్నారు. వినియోగదారులకు ఉత్తమ సేవలతో పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించడానికి సాంకేతిక పద్ధతులను అవలంభిస్తున్నామన్నారు.

# మమ్మల్ని ఆదుకోండి

**-28 ఏళ్లుగా దివ్యాంగ కుమారుడిని కంటికి రెప్పలా కాపాడుకుంటున్న తల్లి**

**-ఉండటానికి గూడైనా కల్పించాలని వినతి**



**ప్రజాపక్షం/ మధిర :** మమ్మల్ని ఆదుకోండి అంటూ ఓ తల్లి కన్నీటి పర్యంతమవుతున్న విషాద సంఘటన ఖమ్మం జిల్లా మధిర పట్టణంలో వెలుగులోకి వచ్చింది. పుట్టకతోనే కాళ్లు, చేతులు చచ్చుబడి వికలాండిగా పుట్టిన కొడుకును ఓ తల్లి దాదాపు 28ఏళ్లుగా కంటికి రెప్పలా కాపాడుకుంటోంది. ఒక పక్క కొడుకుని చూసుకుంటూనే కూలీ పనులకు వెళ్తూ జీవనం సాగిస్తుంది. ఇటీవల కాలంలో ప్రభుత్వ పథకాలు కూడా అందకపోవడంతో జీవనం భారంగా మారింది. ఆ మహిళ వికలాంగుడైన కొడుకుతో ప్రభుత్వ సాయం కోసం ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరిగి అధికారులకు విన్నవించినా తమ గోడును ఎవరూ పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేసింది. మధిర పట్టణం ఎంప్లాయిస్ కాలనీకి చెందిన ముత్తారపు చిరంజీవి, శారద దంపతులకు దివ్యాంగ కుమారుడు శ్రీనివాస్(28), కుమార్తె శివాని ఉన్నారు. శారదా భర్త చిరంజీవి అద్దెకు ఆటోను తీసుకుని నడుపదుతున్నాడు. అయితే ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు చేయడంతో ఆటోకి కిరాయిలు లేక కుటుంబ భారం మరింత కష్టంగా మారింది. తమ కుమార్తె పిజి చదువుతుందని, తనకు ఫీజు కట్టే స్థితిలో కూడా లేమని శారద విలపించింది. వికలాంగుడైన కొడుక్కు వచ్చే ఫెన్షన్ రూ.4వేలు డైపర్లకు కూడా సరిపోవటంలేదని వాపోయింది. అంతేగాక 30ఏళ్లుగా వారు ఉండటానికి కనీసం సొంత ఇల్లు కూడా లేదని, అద్దె ఇంట్లోనే ఉంటున్నామని, అద్దె కట్టడానికి కూడా ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేసింది. కుమారుడిని బాగు చేసుకోవడం కోసం హైద్రాబాద్, విజయవాడ అనేక హాస్పటల్స్ తిరిగినా ఫలితం దక్కలేదని తెలిపింది. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే భట్టివిక్రమార్క స్పందించి ప్రభుత్వం తరుపున కనీసం మాకు ఉండటానికి గుడైనా కల్పించాలని, అలాగే వికలాండైన కుమారిడికి నెల ఖర్చులు ఇచ్చేవిధంగా ఆదుకోవాలని బాధిత కుటుంబం వేడుకుంటుంది.

# రైతులకు విత్తనాలు, జీలుగులు పంపిణీ



**ప్రజాపక్షం/ మధిర రూరల్ :** మధిర పట్టణంలోని పిఎసిఎస్ నందు రైతులకు వరి విత్తనాలు, జీలుగులను మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు సోమవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తిని పెంచడంలో విత్తనం ఒక కీలకమైన వనరు అని, ఇతర వనరుల పనితీరు, సామర్థ్యం విత్తనాల నాణ్యతపై ఆధారపడి ఉంటుందని, అధిక దిగుబడి సాధించడంలో నాణ్యమైన విత్తనం ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని అన్నారు. ఉత్పత్తి, ఉత్పాదకతను పెంచడానికి రైతులకు నాణ్యమైన విత్తనాల సరఫరా చాలా ముఖ్యమైన అంశమని అన్నారు. రైతులు జీలుగులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దీని వలన రసాయన ఎరువుల ఉపయోగం తగ్గుతుందన్నారు. అదేవిధంగా ఖమ్మంపాడు పిఎసిఎస్‌లో ఎడిఎ విజయ్‌చంద్ర చేతుల మీదుగా రైతులకు జీలుగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు జీలుగులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలో గతంలో జీలుగుల పంపిణీ పక్కదారి పట్టినట్లు ఆరోపణలు ఉన్నాయని, జీలుగులు పంపిణీ రైతులకు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని ఎఈఓను ఆదేశించారు. సుబాబుల్ రైతులకు జీలుగులు పంపిణీ చేయరాదన్నారు. ఈ కార్యక్రమాల్లో మధిర సొసైటీ చైర్మన్ బిక్కి కృష్ణప్రసాద్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిరియాల వెంకటరమణగుప్త, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణరెడ్డి, డైరెక్టర్ అద్దంకి రవికుమార్, ఖమ్మం ఎఈఓ సిహెచ్. సుష్మ, పిఎసిఎస్ సీఈఓ శ్రీనివాస్‌రెడ్డి, సిహెచ్.లక్ష్మి , రైతులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి




**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికలకు సిద్ధపడుతున్నట్లుగా కనబడుతుందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా ప్రతిఒక్కరూ కృషి చేయాలని డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో ముఖ్య నాయకుల సమావేశం గామాసు జోగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ పెండింగ్ బిల్లులకు నిధులు విడుదల చేశారని, త్వరలో ఎన్నికలు రానున్న సంకేతాలు కన్పిస్తున్నాయని, గ్రామాల్లో నాయకులు కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజా వ్యతిరే విధానాలను అవలంభిస్తున్నాయని, దీనికి వ్యతిరేకంగా ప్రజల పక్షాన సిపిఎం పార్టీ పోరాటాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో స్థానిక ఎన్నికలపై పార్టీ బలోపేతం కోసం ఇప్పటి నుండి కార్యకర్తలు పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య, మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్, మండల కమిటీ సభ్యులు సగ్గుర్తి సంజీవరావు, గొల్లపూడి కోటేశ్వరరావు, ఆంగోతు వెంకటేశ్వర్లు, షేక్.లాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి కార్యాలయంలో చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరైన చెక్కులను ఖమ్మం ఎంపి క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. వివిధ అనారోగ్యాలతో చికిత్స పొంది ఆర్థికంగా ఆదుకునేందుకు ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాంరెడ్డి సిఫారసుతో లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను సోమవారం గట్టయ్య సెంటర్‌లోని ఎంపి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర్ పంపిణీ చేశారు. ఖమ్మం నగరంలోని సారధినగర్‌కు చెందిన తంగెళ్లపల్లి కాంతమ్మకు రూ. 31వేలు, ముదిగొండ మండలం చిరుమర్రికి చెందిన గాలి నాగమ్మకు రూ. 11వేలు, ఎర్రుపాలెం మండలం ఇనగాలికి చెందిన వేమిరెడ్డి జయమ్మకు రూ. 20వేల చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ అనారోగ్య కారణాలతో ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అండగా నిలుస్తుందన్నారు.

# ఆర్టీసిలో అప్రెంటిస్‌షిప్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** టిజిఎస్ ఆర్టిసి ఖమ్మం రీజియన్‌లోని డిపోలలో ఐటిఐ డీజిల్ మెకానిక్ ట్రేడ్ కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులకు అప్రెంటిస్‌షిప్ శిక్షణ అవకాశాన్ని కల్పిస్తున్నామని ఆసక్తి గల అభ్యర్థులు జూన్ 10లోపు దరఖాస్తు చేసుకోవాలని ఖమ్మం రీజినల్ మేనేజర్ ఎ. సరిరామ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ఆసక్తి గల అభ్యర్థులు www.apprenticeshipindia.org వెబ్ సైట్ ద్వారా ఖమ్మం ఆర్టిసి లోకేషన్ ఎంపిక చేసి అర్హత వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. ఐటిఐ డీజిల్ మెకానిక్ ట్రేడ్‌కోర్సు పూర్తి చేసిన అభ్యర్థుల దరఖాస్తులు మాత్రమే పరిశీలించబడతాయన్నారు. ఆన్‌లైన్‌లో ఎస్ఎస్‌సి మెమో, ఐటిఐ మార్క్స్ మెమో, కుల సర్టిఫికెట్, బ్యాంక్ పాసుపుస్తకం మొదటి పేజీ అప్‌లోడ్ చేయాలని తెలిపారు. మెరిట్ ప్రాతిపదికన ఎంపికైన అభ్యర్థులకు ఖమ్మం రీజియన్ పరిధిలోని ఏడు డిపోల పరిధిలో అప్రెంటిస్‌షిప్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇట్టి అవకాశాన్ని అర్హులైన అభ్యర్థులు వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.

# మున్నేరు వరద విపత్తుపై అధికారుల సమావేశం



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఖమ్మం రూరల్ మండలంలోని మండలపరిషత్ కార్యాలయంలో తహశీల్దార్ పిల్లి రాంప్రసాద్ అధ్యక్షతన మున్నేటి వరద విపత్తుపై సోమవారం అధికారులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహణ, ముందస్తు చర్యలు ప్రణాళిక తయారికి మాన్యువల్స్ రూపొందించడంపై చర్చించారు. ఇందులో భాగంగా మున్నేరు వరద ముంపు ప్రాంతాలను ఐదు సెక్టర్లుగా విభజించి ఐదుగురు గెజిటెడ్ అధికారులను నియమించుకున్నారు. అలాగే ప్రతి సెక్టార్‌కి గజీతగాళ్లతో కూడిన టీంని తయారు చేశారు. ప్రజలు ముంపులో చిక్కుకోకుండా..ముందస్తుగా చేపట్టాల్సిన చర్యలపై వివరాలను అధికారుల ద్వారా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిఇ మన్మధరావు, కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిడీఓ కుమార్, విద్యుత్ శాఖ ఏఇ జిల్లా ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు జీలుగులను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** రైతులు జీలుగులను సద్వినియోగం చేసుకోవాలని మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు అన్నారు. మండల పరిధిలోని తక్కెళ్లపాడు పిఎసిఎస్ నందు సోమవారం రైతులకు వరి విత్తనాలు, జీలుగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు నాణ్యమైన విత్తనాలు వాడటం ద్వారానే పంట అధిక దిగుబడి వస్తుందని, రసాయనీక ఎరువులు వాడకం తగ్గించి జీలుగులు వాడటం ద్వారా ఖర్చు తగ్గుతుందని తెలిపారు. డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క ఆదేశాలతో రైతులకు సరిపడా విత్తనాలను సరఫరా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ ఐలూరు వెంకటేశ్వర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, శీలం శ్రీనివాస్‌రెడ్డి, గుడేటి బాబురావు, అనుమోలు వెంకటకృష్ణారావు, జానిపాషా, దేవరకొండ శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.

# మండల, గ్రామ సమాఖ్యలు ఎన్నిక పూర్తి



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో ఉన్న స్వయం సహాయక సంఘ సభ్యులు గ్రామ సమైక్య అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక నేటితో పూర్తి అయింది. గ్రామాల గ్రామ సమైక్యల అధ్యక్ష కార్యదర్శులు, మండల సమైక్యను సోమవారం ఎన్నిక ప్రక్రియ ప్రత్యేక అధికారి రాజేష్, ఏపిఎం ఆధ్వర్యంలో ఎన్నిక జరిగింది. గ్రామాల్లో గ్రామ సమాఖ్యలు బ్యాంకుల ద్వారా రుణాలు అందించడం వ్యాపార వ్యక్తిగత స్త్రీ నిధిరుణాలు బ్యాంకు లింకేజీ స్త్రీ నిధి స్వయం ఉపాధి జీవనోపాధులపై గ్రామాల్లో అవగాహన కల్పించిన అనంతరం మండల సమైక్యకు ప్రక్రియ పూర్తయినట్లు ఉషోదయ మండల సమైక్య ఉద్యోగ సిబ్బంది తెలిపారు. గత నెల రోజుల నుంచి ఈ ఎన్నిక లప్రక్రియ నేడు మండల సమైక్య ఎన్నిక పూర్తయినట్లు పేర్కొన్నారు. వీరు పదవీకాలం మూడు సంవత్సరాల పాటు పదవి కాలంలో ఉంటారని వారి పేర్కొన్నారు. అధ్యక్షులుగా ఎం రోజా,(రఘునాథ గూడెం), కే నాగమ్మ కార్యదర్శి (ఎర్రబోయినపల్లి), జి ఉమారాణి కోశాధికారి (బత్తులపల్లి) లతోపాటు మరో 12 మందిని కార్యవర్గ సభ్యులు ఎన్నిక జరిగినట్లు ప్రత్యేక అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎం జి జనార్ధన్, ఏపిఎం, సీసీలు, సమాఖ్యలు పాల్గొన్నారు.

# శిక్షణను సద్వినియోగం చేసుకోండి



**- కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**ప్రజాపక్షం/భద్రాద్రికొత్తగూడెం :** అందిస్తున్న లైసెన్స్ సర్వేయర్ల శిక్షణను అంతా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. సోమవారం కొత్తగూడెం యూనివర్సిటి ఆఫ్ మైనింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన లైసెన్స్ సర్వేయర్ల శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి చట్టంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు భూ సర్వే చేసేందుకు లైసెన్సు సర్వేయర్లుగా ఎంపికైన 426 మంది అభ్యర్థులకు ఈ రోజు నుండి శిక్షణ ఇస్తున్నామన్నారు. కొత్త భూ రికార్డుల చట్టాన్ని సక్రమంగా అమలు చేసేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అభ్యర్థులకు మొత్తం 50 రోజుల పనిదినాల్లో శిక్షణ ఇవ్వనున్నామని, రెండు బ్యాచ్‌లుగా విభజించి ఉదయం థియరీ, మధ్యాహ్నం నుండి ప్రాక్టికల్ తరగతులు ఉంటాయన్నారు. హాజరైన విద్యార్థుల అసలైన ధృవపత్రాలను ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి పరిశీలించారు. అనంతరం కలెక్టర్ చేఉల మీదుగా అభ్యర్థులకు సర్వే గొలుసులు, క్రాస్‌స్టాప్, క్యాలిక్యులేటర్, స్కేల్, పెన్సిల్, నోట్‌బుక్‌తో పాటు స్టడీమెటీరియల్ అందించారు. శిక్షణ పూర్తయిన అనంతరం శిక్షణ పొందిన వారికి సర్వేయర్లుగా లైసెన్సులు జారీ చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా మైనింగ్ కాలేజీ ఏడి శ్రీనివాస్, ఇన్స్‌పెక్టర్ డి శ్రీనివాస్, మైనింగ్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి




**- సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం**

**ప్రజాపక్షం/అశ్వారావుపేట :** అశ్వారావుపేట మున్సిపాల్టీగా ఏర్పడిన తర్వాత నూతనంగా ఎన్నికైన సిపిఐ పట్టణ కౌన్సిల్ సభ్యులు పార్టీ నిర్మాణానికి, బలోపేతానికి కృషి చేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మొదటి కౌన్సిల్ సమావేశాన్ని టౌన్ సెక్రటరీ నూకవరపు విజయ్‌కాంత్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ కౌన్సిల్‌లో ఉన్న ప్రతి కార్యకర్త పార్టీ నిర్మాణానికి కృషి చేయాలని, వివిధశాఖల్లో ఉన్న శాఖా కార్యదర్శులు వారి శాఖల్లో పార్టీ సభ్యత్వాన్ని పెంచే విధంగా పని చేయాలని తెలిపారు. అదేవిధంగా ప్రజలతో మమేకమై పనిచేస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేయాలని, వచ్చే పంచాయతీ, మున్సిపాల్టీ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థులను గెలిపించే దిశగా కార్యచరణతో బాధ్యతగా పనిచేసి అధిక స్థానాలు సాధించేందుకు ఎన్నికల సమాయత్తం కావాలన్నారు. సిపిఐ మండల కార్యదర్శి గన్నిన రామకృష్ణ మాట్లాడుతూ ప్రతిఒక్క కౌన్సిల్ సభ్యుడు ఐక్యమత్యంతో గొడవలు పడకుండా పార్టీని ముందుకు నడిపించాలని అన్నారు. ఈ సమావేశంలో ఏటీయూసి మండల కార్యదర్శి పటాన్ జలాల్, డివిజన్ కమిటీ సభయలు జోగిరాజు, పట్టణ కార్యదర్శులు సయ్యద్ జాకీర్, జక్కం బలరాం, ప్రజా సంఘాల నాయకులు చీపుర్ల సత్యవతి, గద్దా సూర్యకుమారి, షేక్.రసూల్‌బీ, చల్లా రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలోనే సొంతింటి కల నెరవేరుతుంది..



**మోటాపురంలో బీఆర్ఎస్ నుంచి 30 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక**



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** కాంగ్రెస్ హాయంలోనే పేదల సొంతింటి కల నెరవేరుతుందని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు అన్నారు. మండలం లోని మోటాపురం లోని ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు సోమవారం మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. బీఆర్ఎస్ నుంచి 30 కుటుంబాలు కాంగ్రెస్ లో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి సాదరంగా అహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం పాటుపడుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం మాయమాటలతో పబ్బం గడిపిందని అన్నారు. ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇళ నిర్మాణాలు శరవేగంగా పూర్తి చేయాలని సూచించారు. పార్టీలో చేరిన వారికి మంత్రి శ్రీనివాసరెడ్డి అండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, జిల్లా నాయకులు కొడాలి గోవిందరావు, మండల నాయకులు వెంకన్న, బొందయ్య, వాసు, మధు తదితరులు పాల్గొన్నారు.

## టాటా ఏసి ఢీకొని మహిళ మృతి

**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని ద్వారకానగర్‌కి చెందిన పదిమల లక్ష్మీ(54) అనే మమిళ కూరగాయలు తీసుకొని వెళుతుండగా ఖమ్మం నుంచి తల్లాడ వపు వస్తున్న టాటా ఏసి ప్రభుత్వ పాఠశాల సమీపంలో ఢీకొనడంతో నాగమణి అక్కడికక్కడే మృతి చెందింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలం వద్దకు చేరుకొని టాటా ఏసిని అదుపులోకి తీసుకున్నారు. మృతురాలు లక్ష్మీ కుమారుడు నాగార్జున ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టంకి తరలించారు.

## ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** సిమెంట్, ఐరన్, ఇసుక ధరల పెరుగుదలను నియంత్రించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ డిమాండ్ చేశారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం ను సోమవారం తహశీల్దార్ వెంకటేశ్వర్లు కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల ను మంజూరు చేసిన లబ్దిదారులు ధరల వలన సంతోషంగా లేరని అన్నారు. విపరీతంగా పెరిగిన ధరలతో ఇళ్ల నిర్మాణం కష్టమేనని పేర్కొన్నారు. లబ్ధిదారులకు ఇసుక, సిమెంట్, ఐరన్ సబ్సీడీ పై అందించాలని కోరారు. అదే విధంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక సక్రమంగా లేదని అన్నారు. అధికార పార్టీ నాయకుల సూచనల మేరకు ఎంపిక జరిగిందని అన్నారు. అదే విధంగా రాజీవ్ యువ వికాసం పథకం అర్హత కలిగిన వారికి ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మన్నె కృష్ణారావు, మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, కాళంగి వెంకటేశ్వర్లు, కందరబోయిన గోపి, గుండెపొంగు క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## పథకాలు గిరిజనులకు అందేలా చూడాలి



**ప్రజాపక్షం/భద్రాచలం :** ఆదివాసీ గిరిజనలకు ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందేలా ప్రతీ యూనిట్ అధికారి కృషి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. సోమవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బారుకు హాజరైన ఆయన పలు ప్రాంతాల నుండి వచ్చిన గిరిజనుల నుండి విన్నపాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వాటిని పరిశీలించిన పిఓ సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. అందిన ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించి పరిష్కరించాలని, అడ్డంకులు ఉండే వాటిపై నివేదికలు సమర్పించాలన్నారు. అర్జీలను ఆన్‌లైన్ ద్వారా ప్రత్యేక రిజిష్టర్ చేయాలని, అర్హులైన ప్రతి వారికి విడతల వారీగా ప్రభుత్వపథకాలు అందిండానికి వీలుంటుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్ రాజ్, డిడి మణెమ్మ, ఇఇ చంద్రశేఖర్, గురుకులం ఆర్‌సిఓ అరుణ, ఎస్‌డిసి రవీంధ్రనాద్, ఏఓ రాంబాబు, భాస్కర్, వేణు, లక్ష్మీనారాయణ, రమణయ్య, మణిధర్, ఆదినారాయణ, లింగా నాయక్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఐటిడిఏలో కారుణ్య నియామకం



**ప్రజాపక్షం/భద్రాచలం :** ఐటిడిఏ కార్యాలయంలో నేడు కారుణ్య నియామకాన్ని చేపట్టారు. ఈ మేరకు 30 సం. పాటు కార్యాలయ సహాయకునగా పనిచేసి అనారోగ్యంతో మృతి చెందిన ఉయికే లక్ష్మయ్య కుమారుడు గణేష్‌కు ఈ నియామకాన్ని గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి శరత్ ఆదేశాల మేరకు ఐటిడిఏ పిఓ రాహుల్ నియాకపు పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ జనరల్ డేవిడ్ రాజ్, పరిపాలనాధికారి రాంబాబు, మేనేజర్ ఆదినారాయణ తదితరులున్నారు.

## సమస్యల పట్ల విచారణ చేపట్టాలి



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** బాధితుల సమస్యల పట్ల విచారణ చేపట్టి తగిన న్యాయం చేయాలని ఎస్‌రి రోహిత్ రాజ్ అన్నారు. ఎస్‌పి కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డేకు హాజరైన బాధితుల సమస్యలన ఆయన అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి బాధితులకు నాయ్యం యాలని ఆదేశించారు. జిల్లాలోని పలు స్టేషన్లలో నమోదైన కేసులు విచారణలో జాప్యం జరగరాదని, వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు.

## నీలాద్రిశ్వర ఆలయ హుండీ లెక్కింపు

**రూ.1.60 లక్షలు ఆదాయం**



**ప్రజాపక్షం/పెనుబల్లి:** నీలాద్రిశ్వర ఆలయ హుండీ కానుకలను సోమవారం లెక్కించారు. పెనుబల్లి మండలం నీలాద్రిలో కొలువైయున్న నీలాద్రిశ్వరుని ఆలయంలో ఫిబ్రవరి 27 నుండి మే 26 తేదీ వరకు భక్తులు సమర్పించిన కానుకలు, ముడుపులను సోమవారం లెక్కించి 1,60, 263 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఈవో రజని కుమారి ప్రకటించారు. సోమవారం సందర్భంగా నీలాద్రిశ్వరునికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. సత్తుపల్లి కి చెందిన మరీదు ప్రసాద్ 10,116 రూపాయలు విరాళంగా స్వామి వారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో నీలాద్రీశ్వర ఆలయ కమిటీ చైర్మన్ చీకటి చిన్న నరసింహారావు, పర్యవేక్షకులు ఈవో ఈ ఎల్వి వెంకట్రావు, నీలాద్రి ఈవో ఎన్. రజనీకుమారి, కొత్తగూడెం గణేష్ సేవా సమితి, అర్చకుడు ఉప్పల ఆదిత్య శర్మ, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రసాయనిక ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువులు వాడండి



**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** మండల రైతులు రసాయనిక ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువులు వాడాలని తిరుమలాయపాలెం సొసైటీ చైర్మన్ చావా వేణుగోపాలకృష్ణ అన్నారు. తిరుమలాయపాలెం ప్రాథమిక సహకార సంఘం పరపతి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం సబ్సిడీపై రైతులకు అందిస్తున్న పచ్చిరొట్ట విత్తనాలను ఆయన పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల రైతులంతా రసాయనిక ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువులు వాడటం ద్వారా భూసారంపెరుగుతుందని, రైతులు పంటల సాగుకు ముందు పచ్చిరొట్ట విత్తనాలు దుక్కిలో చల్లడం ద్వారా భూమిలో కార్బాన శాతం పెరిగి సూక్ష్మ జీవులు పెరిగి భూమి గుల్లబారి వేర్లు భూమిలోనికి వెళ్లి పోషకాలను మొక్కలకు అందిస్తాయన్నారుఉ. ప్రతి రైతు పంట మార్పిడి చేసుకుంటూ వ్యవసాయ అధికారులు తెలిపిన పంటల సాగులో సస్యరక్షణ మెలకువలు తెలుసుకుని అధిక దిగుబడులు సాధించాలని తెలిపారు. మండల రైతులు పచ్చిరొట్ట విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నారెడ్డి సీతారామరెడ్డి, ఎఇఓలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఏసిబి అధికారుల దూకుడు..!



-అవినీతి అధికారుల్లో హడల్...!
-వరుసగా పట్టుబడుతున్న వైనం

ప్రజాపక్షం/వైరా: ఏసిబి అధికారుల దూకుడుతో జిల్లాలో పలు మండల అధికారుల్లో ఆందోళన మొదలైంది. చిరుద్యోగులే కాదు పెద్ద స్థాయిలో ఉన్న అధికారులను సైతం వదలం అంటున్న ఏసిబి అధికారులు. ఉన్నతస్థాయి అధికారులు అయినా సామాన్య ఉద్యోగి అయినా అవినీతికి పాల్పడితే అంతే సంగతులంటూ ఏసిబి అధికారులు చేతల్లో చూపిస్తున్నారు. అవినీతి అధికారుల ఆట కట్టేందుకు విషయంలో ఏసిబి దూకుడుతో అవినీతి అధికారుల్లో సరికొత్త గుబులు ప్రారంభమైంది. ఇటీవల కాలంలో పలుచోట్ల అవినీతి అధికారులు ఏసిబికి పట్టుబడడం ఇప్పుడు జిల్లాలో ప్రతి మండలంలో ప్రభుత్వ శాఖల్లో చర్చనీయాంశంగా మారింది. మండల అధికారుల్లో కవలరం మొదలైంది. అవినీతి అధికారులను టార్గె చేస్తూ ఏసిబి నిఘా పెంచడంతో మండల అధికారుల్లో ఆందోళన కలుగుతుంది. ఏసిబి అధికారుల దాడులతో ఒక్కసారిగా కొందరు అధికారులు ఉలిక్కిపడ్డారు. ఏసిబి స్పీడ్ పెంచడంతో అవినీతి అధికారులను వదిలిపెట్టడం లేదని తెలుస్తుంది.

### అధికారుల్లో ఆందోళన...

ఏసిబి అధికారులు అవినీతికి పాల్పడుతున్న వారిని పట్టుకునే విషయంలో దూకుడు పెంచినట్టుగా స్పష్టం అవుతుంది. ఏసిబి అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా దొరికితే క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు మధ్యవర్తుల ద్వారా లంచం తీసుకుంటున్న వారిని కూడా వదిలిపెట్టడం లేదు. దీంతో కొంతమంది అవినీతి అధికారుల్లో ఆందోళన ప్రారంభమైంది అన్నట్లు సమాచారం.

### గులాబి రంగు ద్రావణం కీలకం...

ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తే కొందరు ఉద్యోగులు, సిబ్బంది ప్రజల నుంచి లంచాలను తీసుకుంటూ పట్టుబడుతున్న సందర్భాల్లో గులాబి రంగు ద్రావణం ఉంటే సీసాలను చూపిస్తుంటారు. లంచగొండి అధికారులను పట్టుకున్నాక వారు తీసుకున్న కరెన్సీ నోట్లతో పాటు పింక్ రంగులో ద్రావణం ఉండే సీసాలను ఎదుట ఉంచుతారు. ఏసిబి అధికారులు బాధితులకు ముందుగానే కరెన్సీ నోట్లు ఇచ్చివాటిని ఉద్యోగులకు లంచంగా ఇవ్వమంటారు. ఈ క్రమంలో ఏసిబి వారు ఆ కరెన్సీ నోట్లకు ముందుగా ఓ కెమికల్ పౌడర్ వ్రాస్తారు. ఆ పౌడర్ మన కళ్లకు కనిపించదు. ఈ క్రమంలో బాధితులు ఆ నోట్లను ప్రభుత్వ ఉద్యోగులకు ఇవ్వగానే ఏసిబి అధికారులు దాడిచేసి ఆ ఉద్యోగులను అదుపులోకి తీసుకుంటారు. పట్టుబడ్డ వారి వద్ద ఉండే లంచం ఇచ్చిన కరెన్సీని స్వాధీనం చేసుకుంటారు. తర్వాత ప్రభుత్వ అధికారులు చేతులను ఓ మిశ్రమంలో ముంచుతారు. ద్రావణం పింక్ రంగులోకి మారిపోతుంది.

### లంచం అడిగితే సమాచారం ఇవ్వండి

ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లినప్పుడు పనులకు సంబంధించి ఎవరైనా అధికారులు ప్రజలను లంచం కోసం డిమాండ్ చేస్తే ఏసిబి టోల్‌ఫ్రీ నెంబర్ 1064కు కాల్ చేయండి. తప్పకుండా న్యాయం చేస్తాం అని ఏసిబి డీఎస్పీ రమేష్ అన్నారు.

# శవాలతో యుద్ధం చేస్తారా....?




-మావోయిస్టు మృతదేహాలను అప్పగించాలి
-మాస్‌లైన్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు

ప్రజాపక్షం/ఖమ్మం : మావోయిస్టు మృతదేహాలను బంధువుకు అప్పగించకుండా కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు శవాలతో కూడా యుద్ధం చేస్తుందా అని సిపిఐ(ఎంఎల్)మాస్‌లైన్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు ప్రశ్నించారు. ఆరు రోజులైనా మావోయిస్టు మృతదేహాలను అప్పగించకుండా అటు బిజెపి, ఇటు ఏపిలోని కూటమి ప్రభుత్వం ఫాసిస్టు విధానాలను అవలంభిస్తున్నాయని కేంద్ర, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల తీరు చూస్తుంటే మావోయిస్టుల మృతదేహాలను చూసి కూడా భయపడుతున్నట్లు ఉందని అన్నారు. సోమవారం సిపిఐ (ఎంఎల్)మాస్‌లైన్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రంగారావు మాట్లాడుతూ మృతదేహాలను బంధువులకు అప్పగించాలని వారి అంత్యక్రియలు గౌరవ ప్రధంగా జరిగేలా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మధ్య భారతంలో నరమేధం సృష్టిస్తున్న బలగాలు మావోయిస్టులను పట్టుకొచ్చి కాల్చి చంపాయన్న ఆరోపణలు వినపడుతున్నాయని రంగారావు ఆరోపించారు. మధ్య భారతంలో ఉన్న అపారమైన ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకే ఈ నరమేధం సృష్టిస్తున్నారని మోడీ, అమిత్‌షాలు రక్త పిపాసులుగా మారారని ఆరోపించారు. ఇప్పటికైనా తమ నరమేధాన్ని ఆపి శాంతి చర్చలు జరపాలని, శవాలను బంధువులకు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు జోక్యం చేసుకుని మధ్య భారతంలో రాజ్య హింసను నిలుపు దల చేయాలని ఆయన కోరారు. జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజాసంఘాల నేతలను పోలీసులు అడ్డుకోవడాన్ని ఖండించారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని వారికి రుణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో గుర్రం అచ్చయ్య, ఆవుల వెంకటేశ్వర్లు, రామయ్య, ఝాన్సీ, మలీదు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు అండగా నిలిచాం



-జాబ్‌మేళా విజయానికి సహకరించిన
ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు
-ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

ప్రజాపక్షం/వైరా: ఈ నెల24న వైరాలో జరిగిన మెగా జాబ్‌మేళాను విజయవంతం చేసిన ప్రతిఒక్కరికి పేరుపేరున కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ శనివారం నాడు జరిగిన మెగాజాబ్ మేళా విజయవంతం అయిందని అందులో భాగంగా సెవెంత్ నుంచి డిగ్రీ బిటెక్ , బి ఫార్మసి, ఐటిఐ ఎం ఫార్మసి , ఇంటర్, డిగ్రీ తదితరులు చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి కల్పించే కార్యక్రమంలో భాగంగా 90 కంపెనీలతో మెగా జాబ్‌మేళా ఏర్పాటు చేశామని, దానికి గాను ముఖ్య అతిథిగా డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క పాల్గొన్నారు. ఈ జాబ్ మేళాకు నిరుద్యోగులకు కల్పించిన అవకాశానికి ఆన్‌లైన్ ద్వారా 9400, ఆన్‌లైన్ ద్వారా 3000 మొత్తం 12400 నిరుద్యోగులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. శనివారం జరిగిన మెగా జాబ్‌మేళాలో హాజరై 8889 మంది ఇంటర్వ్యూకి హాజరయ్యారు. అందుకు తొలి విడతగా 2504 కి ఆ రోజు విడతగా నియామక పత్రాలు అందజేశారు. రెండో విడతగా 1540 మంది నియమితులయ్యారు. మొత్తం 4040 మందికి నియామక పత్రాలు చేయడం జరిగింది. అందుకు ఈ కార్యక్రమం విజయవంతం చేసినందుకు కాంగ్రేస్ నాయకులకు, అధికారులకు, పోలీస్ వారికి లయన్స్‌క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. వచ్చిన వారికి కమిటీ నియమించి వచ్చినా నిరుద్యోగులకు వారి వెంట వచ్చిన తల్లిదండ్రులకు మజ్జిగ, వాటర్, భోజనం వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, డిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, శెట్టిపల్లి సూతకాని జైపాల్, మండల కాంగ్రేస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, టౌన్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, దొడ్డా పుల్లయ్య, రాంపూడి రోశయ్య, శీలం చంద్రశేఖర్‌రెడ్డి, ఫణితి శ్రీను, సూరంపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## వైరా ఎస్సై రామారావును కలిసిన సిపిఐ నాయకులు



ప్రజాపక్షం/వైరా: వైరా ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన పి.రామారావును సోమవారం సిపిఐ మండల కార్యదర్శి యామాల గోపాలరావు ఆధ్వర్యంలో సిపిఐ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మిట్టపల్లి రాఘవరావు, గారపాటి అశోక్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జీలుగులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



ప్రజాపక్షం/వైరా: వైరాలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు తెలంగాణ ప్రభుత్వ సబ్సిడీపై అందించే జీలుగు విత్తనాలను సోమవారం వైరా ఎమ్మెల్యే రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వం రైతాంగానికి ఎప్పుడు అండగా ఉంటుందని, వ్యవసాయ రం గానికి పెద్దపీఠ వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా వ్యవసాయ సంచాలకులు తుమ్మలపల్లి కరుణశ్రీ, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, మాజీ మున్సిపాల్ చైర్మన్ జైపాల్, వైరా మండల కాంగ్రేస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, పట్టణ కాంగ్రేస్ అధ్యక్షుడు ఏదునూరు సీతారాములు, దార్న రాజశేఖర్, ఫణితి శ్రీనివాసరావు, దొడ్డా పుల్లయ్య, కట్ల సంతోష్, చింతనిప్పు కొప్పురావూరి శబరినాధ్, ఫణితి శ్రీను, శీలం చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ విజయవంతం పట్ల వైరాలో తిరంగా ర్యాలీ



ప్రజాపక్షం/వైరా: వైరాలో ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడం పట్ల భారత సైన్యానికి మద్దతుగా వైరాలో శివాలయం వద్ద నుండి బస్టాండ్ వరకు జరిగిన తిరంగ ర్యాలీలో అన్ని వార్గల ప్రజలు పాల్గొన్నారు. జాతీయ జెండాను చేత పట్టుకొని భారతమాతకి జై అంటూ నిర్వహించిన తిరంగా ర్యాలీకి బిజెపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు హాజరయ్యారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలు పాల్గొన్నారు. భారత సైన్యానికి మనందరం అండగా నివాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు అన్నారు. అనంతరం బస్టాండ్ ఆవరణ నందు జాతీయ గీతాన్ని ఆలపించి ర్యాలీ ముగించారు. ఈ తిరంగా ర్యాలీలో వైరా లయన్స్‌క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్ వాసవి క్లబ్ సభ్యులు పలువురు నాయకులు పాల్గొన్నారు. ఎక్కడ ఎలాంటి సంఘటన చోటు చేసుకోకుండా పోలీస్‌లు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## సాకేత్ కృష్ణ హాస్పిటల్‌లో వెరికోస్ వెయిన్స్ ఉచిత వైద్యశిబిరం




ప్రజాపక్షం/వైరా: వైరాలోని తల్లాడ రోడ్డులో ఉన్న సాకేత్ కృష్ణ హాస్పిటల్‌లో జూన్1న వెరికోస్ వెయిన్స్ ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఉబ్బిన నరాలతో బాదపడుతున్న వారు ఈ ఉచిత వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సాకేత్ కృష్ణ హాస్పిటల్ డాక్టర్ సతీష్ కుమార్ తెలిపారు. జూన్1న ఆదివారం ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు ఈ ఉచిత వైద్యశిబిరం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రజలు ఈ ఉచిత వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఎస్సై జగదీష్‌పై ఎస్సీ ఎస్టీ కమీషన్‌కి ఫిర్యాదు



ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం : దళిత యువకుడి ఆత్మహత్యాయత్నానికి కారణమైన ఎస్సైపై చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ కమీషన్‌లో బాధితుడి తండ్రి ఫిర్యాదు చేశారు. తిరుమలాయపాలెం మండలంలోని ఎర్రగడ్డ గ్రామంలో నల్లమల నిరన్‌కుమార్ ఇంట్లో మే 3వతేదీన జరిగిన చోరీలో భాగస్వామ్యమైన బెల్లం అభిలాష్ అనే వ్యక్తిని కేసులో తప్పించే క్రమంలో ఎస్సై కూచిపూడి జగదీష్ విచారణ పేరుతో తన కుమారుడు దారమళ్ళ సందీప్‌ను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి కొట్టి మానసికంగా వేధించడంతో వేధింపులు తాళలేక శీతల పానీయంలో గడ్డి మందు కలుపుకుని సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని తండ్రి తిరుపయ్య ఆరోపించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న సందీప్‌కి న్యాయం చేయాలని, ఆత్మహత్యాయత్నానికి కారణమైన ఎస్సై జగదీష్‌పై, చోరికి ప్రోత్సహించిన బెల్లం అభిలాష్‌పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయడంతో పాటుగా అభిలాష్, ఎస్సై వ్యక్తిగత చరవాణి కాల్ డేటాను వెలికి తీసి సర్వీస్ నుండి తొలగించి విచారణకు ఉన్నతాధికారిన్ని నియమించాలని కోరుతూ ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకి సోమవారం ఫిర్యాదు అందచేశారు. తక్షణమే స్పందించిన చైర్మన్ బక్కి వెంకటయ్య ఎస్సై జగదీష్‌తో చరవాణిలో మాట్లాడి కుల వివక్షతను చూపించడం సరైంది కాదని ఆగ్రహం వ్యక్త ం చేశారు. అనంతరం సందీప్‌కి న్యాయం చేస్తామని హామి ఇచ్చి ఖమ్మం సిపి సునీల్‌దత్‌ను విచారణకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గోవింద గురులింగం, పిడియాల రామయ్య, కొమ్ము పూలే, పోలే పొంగు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.